## ప్రధాని పర్యటనపై ఉన్నత స్థాయి సమావేశం

- బిఆర్కె భవన్‌లో రాష్ట్ర సిఎస్ సోమేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహణ - పాల్గొన్న రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి



2లో...


# కరీంనగర్ వార్త

శనివారం 5, నవంబర్ 2022 | 16 పేజీలు




- రోడ్లపై, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యపు రాశులు
- గత 20 రోజుల నుంచి ఎదురు చూస్తున్న రైతులు
- మందకొండిగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- ఇంకా ప్రారంభం కాని వరి ధాన్యపు కొనుగోళ్లు
- దళారులకు విక్రయిస్తున్న కొంత మంది రైతులు
- లక్షా 76 వేల ఎకరాలలో వరి సాగు
- 3.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా
- జిల్లాలో 257 కొనుగోలు కేంద్రాలకు 105 ప్రారంభం
- 300 క్వింటాళ్ల ధాన్యం సేకరణ
- ఆవునూర్‌లో కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

# రైతుల కష్టాలు

2వ పేజీలో...

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వానాకాలం సీజన్‌కు సంబంధించి వరి కోతలు మొదలై రెండు మూడు వారాలు గడుస్తున్నా ధాన్యం కొనుగోళ్లు మాత్రం మందకొండిగా సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు గుర్తించినప్పటికి ధాన్యం కొనుగోలు మాత్రం జరుగడం లేదు. దీంతో జిల్లాలోని పలు మండలాల్లో ఆర్థికంగా అవసరం ఉన్న రైతులు గత్యంతరం లేక దళారులకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువగా అమ్ముకుంటు నష్టపోతున్నారు. జిల్లాలో ఈసారి వానాకాలం సీజన్‌లో సాధారణ సాగుకు మించి వరిసాగును రైతులు చేశారు. మొత్తం లక్షా 76 వేల 288 ఎకరాలలో వరి పంటను రైతులు సాగు చేశారు. పంట విస్తీర్ణం భారీగా పెరిగినందున సుమారు 3.7 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా పెట్టుకుని పౌర సరపరాల సంస్థ ద్వారా ఈ ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తాం



2 లో..

రాష్ట్రంలో 1545 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** దేశానికి, ప్రపంచానికి ఆహార ధాన్యాలు తెలంగాణ రాష్ట్రం అందిస్తుందని రాష్ట్ర బీసీ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం నగునూర్, చామనపల్లి, చల్లబుత్కూర్, దుర్శేడ్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతులు వానాకాలం పండించిన కోటి యాభై లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో యాభై లక్షలు ఇతరర అవసరాలకు, మరో కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంతో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



16వ పేజీలో...

## మన ఊరు - మన బడి పనులు వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్



16 లో..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు మన ఊరు - మన బడి కార్యక్రమం చేపట్టిందని, మన ఊరు - మన బడి పనులు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు.

# రైతుల కష్టాలు

మొదటి పేజీ తరువాయి...

ఏగ్రేడ్ వరి క్వింటాలుకు 2060, కామన్ రకం 2040 రూపాయలకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం మద్దతు ధరను నిర్ణయించింది. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కోసం మొత్తం జిల్లాలో 257 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఐకెపి ఆధ్వర్యంలో 52, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 191, డిసిఎంఎస్ సంస్థ తరపున 10, మెప్మా ఆధ్వర్యంలో 4 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత నెల 26న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వెంటనే కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అయినప్పటికి జిల్లాలో ఇంకా మందకొండిగా అక్కడక్కడ మాత్రమే కేంద్రాలను ప్రారంభించినప్పటికి ధాన్యాన్ని మాత్రం కొనడం లేదు. దీంతో గత 20 రోజులుగా కొనుగోలు కేంద్రాలలో, రోడ్లపై వరి ధాన్యపు రాశులు కుప్పలు కుప్పలుగా పోసి రైతులు ఎదురు చూస్తున్నారు. కొనుగోళ్లు ప్రారంబం కాకపోవడంతో కొంత మంది రైతులు తమ దాన్యాన్ని దళారులకు విక్రయిస్తూ నష్టపోతున్నారు. మద్దతు దరకంటే తక్కువగా ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలంలో పలు గ్రామాల్లో దళారులు రైతుల నుంచి 1600 నుంచి 1700 రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నారు. క్వింటాల్ దాన్యానికి సుమారు 400 రూపాయలకు పైగా తక్కువ రావడంతో వేలాది రూపాయలు రైతులు నష్టపోయి అప్పుల పాలవుతున్నారు. రైతులు వరి సాగు నుంచి మొదలుకొని ధాన్యాన్ని అమ్మే వరకు కష్టాలు తప్పడం లేదు. తేమ పేరుతో దాన్యాన్ని





కొనుగోలు చేయడం లేదు. ఒకవైపు రోజురోజుకు ఉదయం వేళల్లో మంచు కురుస్తుండడం రైతులకు ఇబ్బందిగా మారింది. ముస్తాబాద్ మండలం ఆవునూర్‌లో ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు దర్నా నిర్వహించారు. ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు 105 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కేవలం 300 క్వింటాల్ల ధాన్యాన్ని సేకరించారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

**త్వరలో అన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**
**జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి**

త్వరలో జిల్లాలో అన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 105 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 300 క్వింటాల్ల దాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉండడంతో కొనుగోలు చేయలేకపోతున్నామని తెలిపారు. 17 శాతం లోపల వస్తే శుభ్రంగా ఉంటే కొనుగోలు చేస్తామని తెలిపారు. తాలు, మట్టి పెల్లలు లేని ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తేవలన్నారు. సోమవారం నుంచి పూర్తి స్థాయిలో అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తామని తెలిపారు.

**కొనుగోలు త్వరగా ప్రారంభించాలి:**
**నక్కల మల్లారెడ్డి, రైతు**



15 రోజుల క్రితం దాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చి కుప్పగా పోశానని రైతు మల్లారెడ్డి తెలిపాడు. మిల్లర్లతో మాట్లాడి చెబుతామని చెప్పినప్పటికి ఇంకా కొనుగోలు చేయలేదు. తాను ధాన్యం కుప్పగా పోసిన సమయంలో తనకు 48 నంబర్ కేటాయించారని ప్రస్తుతం 200 సీరియల్ నంబర్ దాటిందన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనాలని ఆయన కోరారు.

# ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి...



2014కు ముందు కేవలం 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తే ప్రస్తుతం కోటిన్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వంట నరిగా పండాలంటే అవసరమైన నీళ్ళు, పెట్టుబడి, కరెంటు, ఎరువులు సకాలంలో అందిస్తున్నారని తెలిపారు. గతంలో మార్కెటింగ్ చేసుకోవడంలోనూ రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. కేంద్రం నూకలు తినాలని, కొనమని ఖరాఖండిగా చెప్పినా రైతు పండించిన ప్రతి గింజను ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. శ్రీలంక లాంటి దేశాలు ఎదుర్కొన్న ఆహార సంక్షభం చూసామని, కనీసం దాన్ని పట్టించుకోకుండా ముందు చూపు లేకుండా రైతుల పంటలపై చిన్న చూపుతో వ్యవహరించిన తీరుతో కేవలం ఆరు నెలల్లోనే కేంద్రం వద్ద నిల్వలు కొరత ఏర్పడ్డాయని పేర్కొన్నారు. బాబా సాహెబ్ చెప్పిన ఆహార భద్రతను గాలికొదిలి పూర్తి వ్యాపారిలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దురదృష్టమన్నారు. ధాన్యం సేకరణను అడ్డుకునే విధంగా ర్యాకు మూమెంట్ ఇవ్వక, గోడౌన్లు కేటాయించక, ఎఫ్‌సిఐ వంటి సంస్థలను కేంద్రం గుప్పిట్లో పెట్టుకోవడం దారుణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6713 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించామని, ఇప్పటి వరకు 1545 కేంద్రాలు ప్రారంభించి దాదాపు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యంను 6313 మంది రైతుల నుండి సేకరించినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు 100 కోట్ల రూపాయల విలువగల ధాన్యం ప్రభుత్వం సేకరించిందని అన్నారు. సాధారణ రకం 2040, మేలు రకం 2060 మద్దతు ధరతో ధాన్యం సేకరిస్తామన్నారు. నిధుల కొరత లేదని, గన్నీలు, ప్యాడిక్లీనర్లు, టార్పాలిన్లు, మాయిశ్చర్ మిషన్లతో పాటు అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. 25 వేల కోట్ల గన్ని బ్యాగులు అవసరం కాగా 12 కోట్లు గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ఈ నెల ఆఖరిలోగా 25 కోట్ల గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. గతంలో కళ్ళాలు ఉండి ఎఫ్ఎక్యూ వచ్చేదని, ఇప్పుడు నేరుగా కొనుగోలు కేంద్రాలు తెస్తుండడంతో అక్కడ ప్యాడిక్లీనర్ల ఆర్వారా ఎఫ్ఎక్యూ పాటించి ఒక్క గింజను సైతం తరుగు పెట్టే ప్రసక్తే లేదన్నారు. కొన్ని చోట్ల రైతులే స్వయంగా రెండు మూడు కిలోలు తరుగు పెట్టినా సరే ఎట్లుందో అట్ల తీసుకోవాలంటున్నారని అన్నారు. దీంతో మిల్లుల్లో తరుగు తీసుస్తున్నారని, ఈ సారి అలాంటి వాటికి అనుమతించేది లేదన్నారు. గతంలో 14 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతోనే రైస్ మిల్లులున్నాయని, 2300 మిల్లుల్లో నిరంతరాయంగా మిల్లింగ్ ప్రక్రియ కొనసాగిస్తున్నామన్నారు. ప్రతి ఎఈవో పరిధిలోని 5 వేల ఎకరాల వారిగా పిపిసి కొనుగోలు సెంటర్లలోని ట్యాబ్‌లకు అనుసంధానం చేశామని, ఆ ప్రాంతం పంటను ఎలాంటి పరతులు లేకుండా సేకరిస్తున్నామన్నారు. పొరుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో మద్దతు ధరతో కొనడం లేదని, ఆ ధాన్యం తెలంగాణకు వచ్చే అవకాశం లేకుండా పకడ్బందీగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నియంత్రిస్తున్నామన్నారు. లారీ ట్రాన్స్‌పోర్టు దారులు, రైస్ మిల్లర్లు పూర్తిగా సహకరించాలని, స్టోరేజి లేని చోట ఇంటర్మీడియట్ స్టోరేజి ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడా అవసరం ఉంటే అక్కడ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు గతంలోనే ఆదేశించామని పేర్కొన్నారు. రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం వెళ్ళి రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని ప్రతిపక్షాలు హితవు పలికామని తెలిపారు. ధాన్యం సేకరణకు కావాల్సిన ప్రతిది సమకూర్చుకున్నామన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 4.4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా వేసామని 350 కొనుగోలు కేంద్రాలకు గాను 97 కొనుగోలు కేంద్రాలను వంట వచ్చే ఏరియాల్లో ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 7 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, నవంబర్ చివరి నుండి డిసెంబర్ మధ్యలో కొనుగోళ్ళు ఎక్కువగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, అడిషనల్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్, వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షులు రెడ్డవేణి మధు, ప్యాక్ ఛైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కాశెట్టి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సురేష్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటనపై ఉన్నత స్థాయి సమావేశం

**- బిఆర్‌కె భవన్‌లో రాష్ట్ర సిఎస్ సోమేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహణ**

**- పాల్గొన్న రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి**



మొదటి పేజీ తరువాయి...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనపై ఉన్నత స్థాయి అధికారుల సమావేశం శుక్రవారం జరిగింది. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని బూర్గుల రామక్రిష్ణారావు భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర డిజిపి ఎం.మహేందర్ రెడ్డి, ఇతర ఉన్నత స్థాయి పోలీసు అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డితోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) ఫ్యాక్టరీని జాతికి అంకితం చేస్తారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి రామగుండంలో రెండు గంటల పాటు ఉంటారు. ఈ నెల 12వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2.30గంటలకు చేరుకొని సాయంత్రం 4గంటలకు బయలు దేరి వెళ్తారు. రెండు గంటల పాటు ఇక్కడ అన్ని విధాల ఏర్పాట్లు చేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన మంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని శాంతియుతంగా విజయవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా గట్టి బందోబస్తు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా రామగుండంలో ఎన్టీపీసీ హెలిప్యాడ్, ఆ గ్రౌండ్ గురించి ఆరా తీశారు. రూట్ మ్యాప్ కూడా సమీక్షించారు. సమావేశంలో ఆర్ఎఫ్‌సిఎల్ సిఈవో, జీఎం, ఇతర శాఖల అధికారులున్నారు.

# ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్ ఆధారంగా పాఠాలు బోధించాలి

**కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** ఉపాధ్యాయులు అందరూ లెసన్ ప్లాన్ తయారు చేసి, దాని ఆధారంగానే పాఠాలు బోధించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో అమలవుతున్న తొలిమెట్టు కార్యక్రమంపై మండల విద్యాశాఖ అధికారులు, మండల ఎఫ్.ఎల్.ఎన్ నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ మండలాల్లో తొలిమెట్టు కార్యక్రమ అమలు తీరుపై మండల నోడల్ అధికారులను మండల విద్యాశాఖ అధికారులు అడిగి కార్యక్రమ అమలు తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీని అమలు కోసం ఉపాధ్యాయులను ఎంపిక చేసి తగిన శిక్షణ ఇచ్చామన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి. ఏ.శ్రీనివాస్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బి.రాధ, ప్లానింగ్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, జెండర్ కోఆర్డినేటర్ బి.జయ, మండల విద్యాశాఖ అధికారులు రామ్ కిషన్ రాజు, వెంకటేశ్వరరావు, రమాదేవి, రవీందర్, ఎఫ్.ఎల్.ఎన్ మండల నోడల్ అధికారులు రామ్‌ధన్, వేణు ఆనంద్, రవికుమార్, సాంబశివారెడ్డి, రిసోర్స్ టీచర్లు, కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# శివాలయం సుందరీకరణలో రేండ్ల సనత్ కుమార్

### ఆలయ అభివృద్ధికి సహకారం అభినందనీయం

*రామగిరి, నవంబర్04, ప్రభాతవార్త*

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని వందల ఏళ్ల చరిత్ర గల పురాతన ఆలయం శివాలయంను సుందరీకరణలో భాగంగా ఇప్పటికే పలువురు దాతలు అభివృద్దిని చేశారు. కాగా ఇంకా మిగిలి ఉన్న ఆలయంలో అభివృద్ధిలో భాగంగా రేండ్ల సనత్ కుమార్ ప్రత్యేక దృష్టితో అభివృద్ధికి సహకారం అందిచడం అభినంద నీయమని గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన రేండ్ల సనత్ కుమార్ గత అంసెబ్లీ ఎన్నికల్లో మంథని నియోకవర్గ అభ్యర్థి పోటీ చేశారు. అయితే అప్పటి నుంచి తన వంతుగా మంథని నియోకవర్గంకు చెందిన వారు ఆపదలో ఉన్నవారు తన వద్దకు వస్తే సహకారం చేస్తున్నారు. అదే విధంగా తను పుట్టిన గ్రామం కల్వచర్ల కావడంతో తన గ్రామంలోని వందల ఏళ్ల



చరిత్ర గల పురాతన శివాలయంను తన వంతుగా అభివృద్ధి చేయాలనే గొప్ప సంకల్పంతో దాత రూపంలో ఆయన ఆవతారమేత్తి శివాలయంలోని గర్భ గుడి, అంతరాలయం, మండపంలో, ఆలయ చుట్టూ ఆవరణలో నూతన హంగులతో సుందరీకరంగా తీర్చిదిద్దండకు సనత్ సంకల్పించారు. ఇదే గ్రామంకు చెందిన రేండ్ల సనత్ కుమార్ ఇప్పుడు కల్వచర్ల గ్రామంలోని వందల ఏళ్ల చరిత్ర గల పురాతన ఆలయం అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలుస్తోంది. అయితే ఈ సంకల్పంతో గ్రామంలోని వందల ఏళ్ల చరిత్ర గల పురాతన శివాలయంను సుందరీ కరణలో ఇప్పటీకే రూ.7లక్షలపై విలువ గల గ్రానైట్ టైల్స్‌తో నిర్మాణంను చేపడుతున్నారు. కాగా దీనిని 10 రోజుల్లో ప్రారంభంకు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో వందల ఏళ్ల చరిత్ర గల పురాతన శివా లయం అందంగా భక్తులను కనిపించేలా సుందరీకరణ వైపు అడుగుతు వేస్తోంది. అయితే ఈ ఆలయంను సుందరీ కరణకు దాత రూపంలో ముందుకు వచ్చిన రేండ్ల సనత్ కుమార్ కూడా గ్రామంలోని ప్రజలు,



తదితర గ్రామాల నుంచి ఆలయంకు దర్శణంకు వచ్చే భక్తులు ఆయనపై అభిమానాన్ని చుర గొంటున్నారు.

# కనికరం లేని కొడుకులు, కోడళ్లపై ఆర్డీవోకు ఫిర్యాదులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లాలో కనికరం లేని కొడకులు,కోడళ్లపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం ట్రిబ్యునల్ చైర్మన్లుగా ప్రభుత్వం తరపున పనిచేస్తున్న జగిత్యాల,కోరుట్ల ఆర్డీవోలకు వృద్ధ తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.వారు వెంటనే స్పందించి సంరక్షణ కోసం తీర్పులు ఇస్తున్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణ తులసి నగర్‌కు చెందిన మెరుగు భూలక్ష్మిని ఆమె కొడుకు, కోడలు ప్రతి రోజు డబ్బులు ఇవ్వాలని,తానూ ఉంటున్న ఇల్లును తమ పేరిట రిజిస్టర్ చేయాలని హింసలకు గురిచేస్తు న్నారని,చంపుతామని బెదిరిస్తున్నారని ఆర్డీవోకు కార్యాలయంలో ఏవోకు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో తన ఫిర్యాదుపై ఆర్డీవో మందలిస్తూ



జైలు శిక్షకు గురవుతారని హెచ్చరించగా రెండు మాసాలుగా వేధింపులు ఆగి పోయాయని,మళ్లీ గత పక్షం రోజులుగా ప్రైవేట్ టీచర్ అయిన కోడలు వేదింపులు భరించలేక తనకు ప్రాణభయం ఉందని,కొడుకు,కోడలును తన స్వార్జిత ఇంటి నుంచి వెల్లగొట్టి పోలీసులతో రక్షణ కల్పించాలని బోరున ఏడుస్తూ సీనియర్ సిటీజన్స్ అసోసియోషన్ రాష్ట్ర కార్యదర్శి హరిఅశోక్ కుమార్, ప్రతినిధులు బొల్లం విజయ్, విశ్వనాథం, గంగాధర్‌ల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయ ఏఓ రాజ్ మనోహర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.కౌన్సిలర్‌కు వెళితే దాడి చేయ డానికి ఆ కోడలు యత్నించి,బూతులు తిట్టారని కౌన్సిలింగ్ అసిస్టెంట్స్ సైతం ఏవోకు ఫిర్యాదు చేశారు.ఆ కోడలుపై పోలీసులకు ఆర్డీవో ద్వారా లేఖ జారీఈ చేయబడుతుందని ఏవో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాధిత అత్త, సీనియర్ సీటిజన్స్ కమిటీ ప్రతినిధులు, కౌన్సిలింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# తాళం వేసిన ఇంట్లో చోరీ

*రామగిరి, నవంబర్04, ప్రభాతవార్త*



మండలంలోని కల్వచర్ల గ్రామంలోని కోక్కుల రాజయ్యకు చెందిన తాళం వేసిన ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన శుక్రవారం ఉదయం తెలిసింది.పోలీసులు తెలిపిన వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామం చెందిన కోక్కుల రాజయ్య కుటుంబ సభ్యులతో కలిసి గత నెల 29న ముడేశ్వర దేవలయం తీర్థ యాత్ర కర్ణాటకు వేళ్లారు. కాగా తిరిగి గురువారం రాత్రి 2గంటల సమయంలో ఇంటికి చేరుకున్న సమయంలో ఇంటి తాళం పగులగొట్టి ఉడంటంతో పాటు ఇంట్లో ఉన్న రెండు బీరువాలోని 8కేజీల మాటిలు, 2జతల కమ్మలు, 3గ్రాముల చేవి పోగులు, డైమండ్‌రాయి ముక్కుపుడక, తదితర ఆభరణాలు చోరీకి గుర్తైనట్లు ఇంటి యజమాని కోక్కుల రాజయ్య గుర్తించారు. కాగా రామగిరి పోలీసులకు ఫీర్యాధు చేయడంతో ఎసై కటికే రవి ప్రసాద్ సంఘటన స్థలంకు చేరుకొని పరిశీలించారు. అదే విధంగా ఇంటి యజమాని రాజయ్య ఇచ్చిన ఫిర్యాధుతో కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బియ్యాం పంపిణీ చేసిన గడం నాగరాజు

*మానకొండూర్,ప్రభాతవార్త :*



మానకొండూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన తొర్రికొండ ఓదెలు ఇటీవల మృతి చెందారు. శుక్రవారం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం మృతుడి కుటుంబాన్ని పరా మర్శించి 50కిలోల బియ్యం, రూ.2వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొంగుని శ్రీనివాస్‌గౌడ్, ఆరెల్లి తిరుపతి గౌడ్, శ్రీహరి, పాకాల దుర్వాస రెడ్డి, ఉష, కోయిల శ్రీనివాస్, దేవేందర్, వేణు, గణేష్, సాయి కృష్ణ, పూసాల సుబ్బు, దాసరి చేరాలు, రమేష్,సురేష్, కిరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమి హద్దురాళ్లు తొలగించి ఆరుగురిపై కేసు నమోదు

### -మానకొండూరు సీఐ రాజకుమార్

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూరు గ్రామ శివారు లోని సర్వే నెంబర్ 1265లో ఐదు గుంటల భూమి తగాదాల్లో హద్దు రాళ్ళు తొలగించిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మాదాసు రాజ్ కుమార్ శుక్రవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం...కరీంనగర్‌కు చెందిన నిరుమళ్ళ శ్యాంసుందర్ కూతురు గుర్రం అనూష కు చెందిన మానకొండూరు గ్రామ శివారులోని సర్వేనెంబర్ 1265లో ఐదు గుంటల భూ తగాదా విషయంలో భూమిలో కి దౌర్జన్యంగా హద్దు రాళ్లను తొలగించి, చదును చేయించిన కరీంనగర్ కు చెందిన గంప రమేష్, గంప లవ కుమార్, గంప ఫణీంద్ర, గంప నాగరాజు, కొండ మురళి, వంగల సంతోష్ లపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# వాహనదారులు జాగ్రత్త

### -లింగాపూర్ లో కల్వర్ట్ పై పడ్డ గుంత

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మానకొండూరు నుండి వెల్ది గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అయిన లింగాపూర్ గ్రామ సరిహద్దు, శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయ సమీపంలో గల ప్రధాన రహదారి కల్వర్ట్ పై పెద్ద గుంత పడింది. ప్రధాన రహదారిపై వేగురుపల్లి, లక్ష్మీపూర్, వెల్ది గ్రామాల వాహనదారులు నిత్యం మానకొండూర్, కరీంనగర్ పట్టణం వాహనాలపై వెళ్తుంటారు. రహదారిపై పడ్డ గుంత రాత్రివేళ ఏర్పడక ఇటీవల పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. సంబంధిత ఆర్ అండ్ బీ ఎస్సారెస్పీ అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయాలని పలు వాహనదారులు కోరుతున్నారు.

# అక్రమంగా భూమి లాక్కొని దౌర్జన్యం చేస్తే ఊరుకునేది లేదు

### -సీపీఎం పార్టీ జోన్ కార్యదర్శి సుంకరి సంపత్

*మానకొండూర్,ప్రభాతవార్త :*

మానకొండూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయితీ పాలకవర్గం అభివృద్ధి పేరుతో అక్రమంగా మోదుంపల్లి విజయ్ కుమార్ భూమిలో ఆక్రమించడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా ఖాండిస్తున్నామని సీపీఎం జోన్ సెక్రెటరీ సుంకరి సంపత్ అన్నారు. గురువారం అక్రమణకు గుర్తైన విజయ్ కుమార్‌కు చెందిన భూమిని సీపీఎం పార్టీ బృందం సందర్శించి బాధితులకు అండగా పోరాడుతాం అన్నారు. దీనితో విజయ్ కుమార్ సుమారు 6గంటల వరకు రోడ్ భూమి నష్టపోవడం జరుగు తుందని తెలిపారు. పాలకవర్గం కు అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ఉన్న



పాత రోడ్డుకు ఇరువైపులా సమానంగా రోడ్డు వెడల్పు చేయాలి అంతేకానీ కక్షపూరితంగా అన్యాయం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆర్ అండ్ బీ అధికారులు వెంటనే మానకొండూరు నుండి వేగురుపల్లి వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ఎన్ని ఫీట్ల వెడల్పు ఉందో అందులో తారురోడ్డు ఎన్ని ఫీట్లు ఉందో బహిర్గతం చేయాలని అన్నారు. ఒకవేళ రోడ్డు వెడల్పు చేయాల్సిన పరిస్థితి వస్తే నష్ట పోతున్న బాధితులకు నష్టపరిహారం చెల్లించి ముందస్తు నోటీసు ఇచ్చి చేయాలి తప్ప తమ ఇష్టాను సారంగా అభివృద్ధి పేరుతో అమాయకులపై దౌర్జన్యం చేయడం సరైంది కాదని ఆరో పించారు. ఇప్పటికైనా అధి కారులు వెంటనే స్పందించి బాధి తులకు న్యాయం చేయకుంటే సీపీఎం పార్టీ బాధితుల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జోన్ కమిటీ సభ్యులు శ్రీరాముల నారాయణ, రాయికంటి శ్రీనివాస్, జి నాగ నాగయ్య, నాయకులు సూర్య, శేఖరు, వెంకటయ్య బాధితులు విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం నేరుగా పోలీస్ స్టేషన్‌కి రావాలి

### - ఎస్ఐ మహేందర్

*ఓదెల, ప్రభాత వార్త:*

ప్రజలకు సమస్యలు ఉంటే సమస్యల పరిష్కారం కోసం నేరుగా పోలీస్ స్టేషన్ కి రావాలని ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ... చట్టాన్ని ఎవరు అతిక్రమించిన తప్పులు చేస్తే ఎంతటి వారినైనా ఆపేక్షించేది లేదని, ప్రజలు ఏ సమస్య వచ్చిన నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని, ఎలాంటి పైరవీలకు



తావు లేదని అన్నారు. పోత్కపల్లి స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఎలాంటి నేరాలు, సంఘటనలు జరిగితే 100కు ఫోన్ చేస్తే 10 నిమిషాలలో సంఘటన స్థలానికి చేరుకుంటామని, ఎప్పటికప్పుడు ప్రజలకు అందు బాటులో ఉండి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# అధికారుల గైర్హాజరుపై ఎంపిపి ఆగ్రహం

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు అధికారుల గైర్హాజరుపై ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 15 రోజుల క్రితం నుంచే సర్వసభ్య సమావేశానికి సంబంధించి నటువంటి సమాచారం ఇచ్చినప్పటికీ కొంత మంది అధికారులు సమావేశానికి రాకపోవడం పట్ల ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులపై సమీక్ష ఉంటుందని తెలిసినప్పటికీ అధికారులు రాకపోవడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం ఎంపిడిఓను గైర్హాజరు అయిన అధికారులందరికీ మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం పలువురు సర్పంచ్‌లు పలు



సమస్యలను సమావేశంలో చర్చించారు. కన్నాల గ్రామ పంచాయతీ నుంచి బామ్లానాయక తండా వరకు రోడ్లకు ఇరువైపుల చెట్లు పెరిగి ప్రమాదకరంగా మారా యని, వీటిని తొల గించాలని సర్పంచ్ రాజు నాయక్ కోరారు. అలాగే ప్రభుత్వ కార్యాల యాలకు పక్కాభవనాలు లేకపోవడం ఇబ్బందికరంగా మారిందని, పక్కా భవనాల నిర్మా ణానికి అధికారులు చొరవ తీసు కోవాలని, అందరికీ అను కూలంగా ఉన్నటువంటి ధర్మారం క్రాస్ రోడ్డు వద్ద పక్కా ప్రభుత్వ భవనాలను ఏర్పాటు చేయడం అందరికీ సబబుగా ఉంటు ందని పలువురు ప్రజాప్ర తినిధులు ఎంపిపి దృష్టికి తీసుకు వచ్చారు. మిషన్ భగీరథ, విద్యుత్ వంటి ఇతర సమస్యలపైన సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో సర ్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మల్లెత్తుల శ్రీనివాస్, సర్పంచ్‌లు దుర్గం జగన్, రాజు నాయక్, ఆడేపు శ్రీనివాస్, ఎంపిటిసిలు అతీఖ్, దుర్గం కుమార్, తహశీల్దార్ వరంధన్, ఎంపీవో షబ్బీర్ ఫాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనుల ప్రారంభం

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకుర్తి మండల కేంద్రంలో డిఎంఎఫ్‌టి నిధులతో నిర్మించబోయే సిసి రోడ్డు నిర్మాణం పనులను సర్పంచ్ దుర్గం జగన్ శుక్రవారం ప్రారంభించారు. డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా గ్రామంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు సర్పంచ్ జగన్ తెలిపారు. ఇందుకు సంబంధించి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి పనులను ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాదాసు సతీష్, వార్డు సభ్యులు, తెరాసా నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ పిట్టల రాజేందర్‌కు కొవ్వొత్తులతో నివాళులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో టియుడబ్ల్యూజేయు ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ పిట్టల రాజేందర్ మృతి పట్ల ఓదెల జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రామినేని మృత్యుంజయ్, నాగపురి తిరుపతి, నల్లగోని అనిల్, పల్కపాటి రాజేష్ కుమార్, చెరుకు శంకర్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ పిట్టల రాజేందర్‌కు కొవ్వత్తులతో ఘన నివాళి

ముత్తారం, ప్రభాతవార్త.



అనారోగ్యంతో బాధ పడుతూ గత రెండు రోజుల క్రితం మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్, గోదావరిఖని ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపకుల్లో ఒకరు అయిన పిట్టల రాజేందర్‌కు ముత్తారం మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వత్తులతో ఘన నివాళి అర్పించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, కొవ్వత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన జర్నలిస్టుల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అయన లేని లోటు ప్రతికా రంగానికి తీరదని అన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి అక్కల నారాయణ, ఉపాధ్యక్షులు, జిల్లా ఈసి మెంబర్ గిరివేన రాకేష్, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీధర్, కోశాధికారి చిప్ప రాజేశం, ప్రచార కార్యదర్శి వెలుమరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనంతుల సంతోష్, మండల కార్యదర్శి అనుము వీరాస్వామి, కార్యవర్గ సభ్యులు మల్యాల దేవేందర్, అయిలి సంతోష్, కోటగిరి అంజి ప్రసాద్, చెలుకల యుగేందర్ తదితరులున్నారు.

## నూతన పంచాయితీ భవనానికి భూమి పూజ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం వల్బాపూర్ నూతన పంచాయితీ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి 20 లక్షల మంజూరు కావడంతో గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఏఈ రామ్ బాబు, విండో డైరెక్టర్ కామిడి కావ్య శ్రీనివాస్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్

### - మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి 26,500 జరిమానా : ఎస్ఐ

వీణవంక, ప్రభాత వార్త:

రోడ్డు ప్రమాదాల నియంత్రణకె డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మద్యం త్రాగి వాహనాలు నడపడం వల్ల చాలా మంది ప్రమాదాలకు గురై చనిపోవడం జరుగుతుందని, మరి కొంత మంది తీవ్ర గాయాలకు గురి కావడం జరుగుతుంది అన్నారు. ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగు తుందన్నారు. ఇటీవల మద్యం త్రాగి వాహనాలు నడిపిన 23 మంది వ్యక్తులకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన తర్వాత హుజు రాబాద్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 26,500 లు జరిమానా విధించడం జరిగింద న్నారు. మద్యం త్రాగి వాహనాలు నడిపినట్లయితై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడమే గాక లైసెన్స్ రద్దు కోసం ప్రతిపాదనాలు పంపడం జరుగు తుందన్నారు.



కోరుట్ల వార్త

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యంవిక్రయించి మద్ధతు ధర పొందాలని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. కోరుట్ల మండలంలోని మాదాపూర్, పైడిమడుగు జోగిన్‌పల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విద్యా సాగర్ శుక్రవారం ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయంమని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుదాన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంట్రావ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, పీఎసీఎస్ చైర్మెన్లు సింగిరెడ్డి నర్సా రెడ్డి. బండి భూమగౌడ్, గడ్డం అదిరెడ్డిరెడ్డి. నీలగిరి జగన్‌మోహన్‌రావు, సర్పంచులు వి. అంజయ్య. డి. భీమా రెడ్డి, డి. నర్సు రాజ నర్స య్య, ఎంపీటీసీలు కృష్ణారెడ్డి, మాధురిగోపాల్, అధికారులు డిఅర్‌డిఒ వినోద్‌కుమార్, ఎంపీడిఓ నీరజ, పాల్గొన్నారు

## శ్రీవారి ఉత్సమూర్తుల ఊరేగింపు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాల యంలో శ్రీవారి బ్రహోత్స వాలో భాగంగా గ్రామంలోని అంజనే యస్వామి దేవాలయం నుండి వెంకటేశ్వస్వామి దేవాలయం వరకు శ్రీవారి ఉత్స వామూర్తులను శుక్రవారం ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ తోట నారాయణ, సర్పంచ్ తోట శారదలింగారెడ్డి, అలయ చైర్మెన్ కటుకం రాజేష్, విఠల రవీంధర్, అలయకమిటి పాల్గొన్నారు

## రసాభాసగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

### - అధికారుల నిలదీతలు - సభ్యుల ఆగ్రహం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సర్వసభ్య సమావేశంలో అధికారులను పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు నిలదీశారు. పలు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వహిస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, జిల్లా ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ జనార్ధన్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్ఐ సాయిరాంతోపాటు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# కార్మికులకు నాణ్యతలేని వస్తువులు పంపిణీ

## కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన 35వ వార్డు కౌన్సిలర్ అనుమానుల జైశ్రీ రఘు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల మున్సిపాలిటీలో సానిటేషన్ వర్కర్‌లకు సంబంధించిన ఆప్రాన్స్,గ్లౌజ్‌ల కొరకు టెండర్ పిలువగా ఒక కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకొని ఆప్రాన్స్,గ్లౌజ్‌లు ఇవ్వగా,అక్టోబర్ 14వ తేదినా చైర్మన్,కమీషనర్‌ల చేతుల మీదుగా శానిటేషన్ లేబర్లకు పంపిణీ చేయగా నాసిరకం ఆప్రోన్స్ ఇవ్వడం వల్ల అవి రెండు రోజులల్లో చినిగి పోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి.రవికి జగిత్యాల పట్టణ 35వ వార్డు కౌన్సిలర్ అనుమానుల జైశ్రీ రఘు శుక్రవారం ఫిర్యాదు చేశారు.చాలా మంది కార్మికులు మా దృష్టికి తీసుకురాగా అక్టోబర్ 21వ తేదీనా మున్సిపల్‌లో జరిగిన అత్యవసర సమావేశంలో డిఈ నిలదీయగా వారికి వత్తాసు పలుకుతో మా మీదకు దురుసుగా మాట్లాడటం జరిగిందని తెలిపారు.గత సెప్టెంబర్ మాసంలో కూడా 29-09-2022 రోజున జరిగిన సాధారణ సమావేశంలో సెప్టెంబర్ 17 తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన లైటింగ్ ఏర్పాటులో కూడ పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కౌన్సిలర్ రఘు ఆరోపించారు.మూడు రోజుల ఏర్పాటు చేయాల్సిన లైటింగ్‌లో అవకతవకలు, అన్నీ సెంటర్‌లలో ఏర్పాటు చేయక పోవడం,టవర్‌కు ఏర్పాటు చేసిన లైటింగ్ కూడా కలర్ కవర్ లైట్లపైన ఏర్పాటు చేసినట్లు సెప్టెంబర్ మాసం సాధారణ సమావేశంలో డిఈ ని అడగగా నిర్లక్ష్య సమాధానం చెప్తూ వారికి వంత పాడుతూ మున్సిపల్ ప్రజా ధనం దుర్వినియోగానికి కారకులుగా మారుతున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని,ప్రస్తుతం మున్సిపల్ డిఈ గా విధులు నిర్వహిస్తున్న రాజేశ్వర్, మున్సిపల్‌లో బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్ని పనులుచేయించటం జరిగిందని .క్వాలిటీ కంట్రోల్ రిపోర్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని అలాగే కొత్త డిఈని నియామకం చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## జిల్లా సమాఖ్య కార్యవర్గ సమావేశానికి హాజరైన డిఆర్డీవో వినోద్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యాలయంలో జరిగిన జిల్లా సమాఖ్య కార్యవర్గ సమావేశానికి డిఆర్డీవో వినోద్‌కుమార్ శుక్రవారం హాజరై మాట్లాడుతూ జిల్లా సమాఖ్య కార్యవర్గ సభ్యులు,పాలకవర్గ సభ్యులు జిల్లా మండల గ్రామ సమాఖ్యలన్ని ఆర్థిక లావాదేవీల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని సభ్యులందరికీ ఆర్థిక లావాదేవీలపై అవగాహన కల్పించాలని, జిల్లా బ్యాంకు లింకేజ్ స్త్రీనిధి సిహెచ్‌సి సెంటర్ల ఏర్పాటు, ఎంటర్ప్రైస్ ఏర్పాటుకు రాష్ట్రస్థాయిలో ప్రథమస్థాయిలో ఉండే విధంగా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్‌డివో సుధీర్ మాట్లాడుతూ మన జిల్లాలో మూడు మండల సమాఖ్య ఈ సంవత్సరం ఆదర్శ మండలాలుగా ప్రత్యేక కార్యక్రమం తీసుకొని నిర్వహించడం జరుగుతుందని ఇలా అన్ని మండలాలు ఆదర్శవంతమైన మండల సమాఖ్యగా అభివృద్ధి చెందాలని కోరారు.ఎల్‌డిఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు లింకేజ్,రికవరీలో జగిత్యాల జిల్లా సంఘాలు రాష్ట్రస్థాయిలో మంచిపేరు సంపాధించకున్నారని తెలిపారు.నాబార్డ్ డిడిఎం మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా సమాఖ్య రూరల్ మార్ట్ ద్వారా గ్రామీణ మహిళా సంఘాల ఉత్పత్తి చేస్తున్న వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం లభిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో డిపిఎం మానిక్‌రెడ్డి, వెంకటేషం, మల్లేషం, వనజ,జిల్లా సమాఖ్య కార్యవర్గ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## తాటిపల్లి సురభి గోశాలలో అంగరంగ వైభవంగా సప్తాహా జ్ఞానయజ్ఞం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలోని సురభి గోశాలలో ప్రముఖ జ్యోతిష్య,వాస్తు,పౌరానిక,వేద,పండితులు శ్రీ నంబి వేణు గోపాలచార్య కౌశిక ఆధ్వర్యంలో 48వ భాగవత సప్తాహా జ్ఞానయజ్ఞం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది.ఆచార్యులు తొలుత గోపూజ జరిపి ప్రవచనాలు ప్రారంభించారు.అనంతరం బ్రాహ్మనోత్తములకు పూజ నిర్వహించారు.ఆచార్యులు ప్రవచనాలు చెబుతుంటే శ్రోత్తలు మంత్రముగ్దలై విన్నారు.వేలాదిమంది భక్తులు జ్ఞానయజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమలో వాస్తు పండితులు నమిలికొండ రమణాచార్యులు,గీతా సత్సంగ్ కార్యదర్శి పాంపట్టి రవీంధర్,గోశాల అధ్యక్షుడు రాజిరెడ్డి,కార్యదర్శి కమలాకర్‌రావు,మంచాల జగన్,జిడిగే పురుషోత్తం,భాగవత పారాయణ గాయకులు సుధాకర్‌రావు,వికాస తరంగిని జమున బృందం,సత్యసాయి సేవా సమితి సభ్యులు,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, భక్తులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ట్రాక్టర్ మంజూరు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



నమిలికొండ గ్రామనికి చెందిన బొల్లుమల్ల మల్లేషంకు ఎస్సీ కార్పోరేషన్ లోన్ ద్వారా ట్రాక్టర్ మంజూరు కాగా ఎంపిపి మేనేని స్వర్ణలత రాజా నర్సింగరావు,జడ్పిటిసి ప్రశాంతికృష్ణరావు,కెడిసిసి బ్యాంకు వారి సహకారంతో అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ప్రసాద్ తెరాస మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,ఉపాధ్యాక్షుడు రొడ్డ శరత్,ఎంపిటిసి సామల లక్ష్మణ్,తెరాస నాయకులు,బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## మద్దతు ధర ఇచ్చేందుకే కొనుగోలు కేంద్రాలు

కాల్వశ్రీరాంపూర్,ఫ్రభాతవార్త :



రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు వెన్నంపల్లి మంగపేట,పెగడపల్లి గ్రామాలలో పిసిసిఎస్ ద్వారా వారి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు వెన్నంటే ఉంటుందని రైతుకు ఏ కష్టం వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని వారు తెలిపారు. వారి ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల అధ్యక్షుడు నూనెటి సంపత్‌యాదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,కునారం పిసిసిఎస్ చైర్మన్ గజ్వేల్ పురుషోత్తం కాల్వశ్రీరాంపూర్ పిసిసిఎస్ అధ్యక్షుడు చదువు రామచంద్రారెడ్డి,మార్కెట్ చైర్మన్ కొట్టే సుజాత రవి,వెన్నంపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్‌రెడ్డి,మంగపేట బుర్ర మంగ సదయ్య,తహసీల్దార్ అనుపమరావు, పెగడపల్లి సర్పంచ్ ఆరెళ్ళ సుజాత రమేష్, ఎంపీటీసీలు సుంకం నిర్మల ఆయా గ్రామాల డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న నక్క స్రవంతిని పరామర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ నక్క జీవన్ సతీమణి నక్క స్రవంతి అనారోగ్యంతో స్థానిక శ్రద్ధ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.వెంట నాయకులు బాలె శంకర్ ఉన్నారు.

## బుగ్గారంలో విద్యుత్ తీగలు కాళీ ఇల్లు దగ్ధం

### పరామర్శించిన తహశీల్దార్ ఫారూఖ్

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లోని వాటర్ ట్యాంక్‌కి సమీపంలో శుక్ర వారం మధ్యాహ్నం విధ్యుత్ ప్రాబ్లమ్‌తో కేతి గంగవ్వ ఇల్లు కాలి పోయింది. సమా చారం తెలుసు కున్న స్థానిక ఎమ్మార్వో ఫారూఖ్, ఆర్‌ఐతో కలిసి ఇల్లును పరిశీలించి వాళ్లకి మనోధైర్యం ఇచ్చి ప్రభుత్వం ద్వారా ఆదు కుంటామని తెలిపారు.తక్షణ సాయం కింద ఎమ్మార్వో ఫారూఖ్ ప్రభుత్వం ద్వారా బియ్యం,నిత్యవసర సరుకులు అందించారు.ఆయన వెంట సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుసేంధర్,కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రెహమాన్ తదితరులు ఉన్నారు.

## టిడి వ్యాక్సినేషన్‌ను విజయవంతం చేయాలి

### : వైద్యాధికారి నిస్సిక్రిష్ణానా

ఎలిగేడు,ప్రభాతవార్త :



పిల్లలకు ధనుర్వాతం కంఠస్పర్తి లాంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా పదిసంవత్సరాలు 16 సంవత్సరాల పిల్లలకు టిడి వ్యాక్సినేషన్ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎలిగేడు వైద్యాధికారి నిస్సిక్రిష్ణానా అన్నారు. శుక్రవారం వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ మండల టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నా 10 సంవత్సరాల పిల్లల 16 సంవత్సరాల పిల్లలకు ధన్వంతరి వ్యాధి రాకుండా ఏడవ తేదీ పదవ తేది 14 వ తేదీలలో టీకాలు వేస్తామని తల్లిదండ్రులు అవగాహన కల్పించుకని పిల్లలకు టీకాలు వేయించాలని కోరారు. టీకాల ద్వారా ఎలాంటి దుష్పరిమాణాలు ఉండవని ఆమె తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఎలిగేడు హెచ్‌ఎం జీవన్‌రెడ్డి,జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పురుషోత్తం,డాక్టర్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

## శంకులపల్లిలో పశువులకు లింపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని శంకులపల్లి గ్రామంలో పశువులకు లింపి చర్మ వ్యాధులకు సంబంధించి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టీకాలు వేసే కార్యక్రమాన్ని స్థానిక 15వ వార్డు కౌన్సిలర్ తోట మల్లికార్జున్ ప్రారంభించారు.గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఇటీవల పశువులకు సోకుతున్న లింపి వ్యాధికి సంబంధించి టీకాలు వేయడంతో పాటు లింపి చర్మ వ్యాధి లక్షణాలు,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు భూమయ్య,ఇతర సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెటుపల్లి వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్హర్ మండల నాయకులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలోని మల్హర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్లారం గ్రామానికి యాచినేని లింగారావు, కోట సమ్మయ్య, ఉటూ ్నర్ సదానందం, పోతసాని ఆశోక్, గూగూలోత్ బలరాంనాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అద్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

### మంథని హమాలి సంఘం నూతన కార్యవర్గానికి అభినందన

మంథని మున్సిపల్ పరిధిలోని హమాలి సంఘం నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నిక కాగా వారిని శుక్రవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అభినందించారు. అధ్యక్షునిగా గుర్రాల సమ్మయ్య, ఉపాధ్యక్షునిగా సది నియమితులైన సందర్భంగా వారిని శాలువతో సన్మానించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన జంజర్ల మల్లేశ్ ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబానికి జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశం మేరకు సర్పంచ్ భీముని పుష్పవెంకటస్వామి, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం బియ్యంతో పాటు ఆర్తిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా 12రోజులోపు గ్రామపంచాయతీ నుండి డెత్‌సర్టిఫికేట్‌ను అందించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి 50కిలోల బియ్యంతో పాటు రూ.3500 నగదును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భీముని వెంకటస్వామి, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, టిఆర్‌ఎస్ గ్రామశాఖ అద్యక్షుడు కోరవన శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంజర్ల రాజు, లింగయ్య, అప్పాల పోచమల్లు, ఆరెల్లి కొమురయ్య, తాటి సమ్మయ య్, చింతకింది సది, ఆకుల సందీప పాల్గొన్నారు.

## నాల్గవ రోజుకు చేరిన లయన్స్ క్లబ్ ఉచిత వైద్య శిబిరం

మల్లాపూర్ - ప్రభాతవార్త :




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరం శుక్రవారంతో నాల్గవ రోజుకు చేరగా మండలంలోని నడికుడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరంలో డా.సాదుల వెంకటస్వామి ఆధ్వర్యంలో 65 మందికి మధుమేహం పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి, సుద్దపల్లి లింగమూర్తి, గ్రామనాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో మోడ్రన్ ఫిష్ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి

### -మెట్‌పల్లి మండల గంగపుత్ర సంఘ అధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ప్రభుత్వం చొరవ చూపి మెట్‌పల్లిలో మోడ్రన్ ఫిష్ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని మెట్‌పల్లి మండల గంగపుత్ర సంఘ అధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సహకారం సంఘాల కమిటి ఐబి గెస్ట్ హౌజ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలోకి ఇతర కులాల వారిని చేరిస్తే కోరుట్ల నియోజకవర్గంలో అగ్గిరాజేసిన వారవుతారాని బిసిలలో రజక,మంగళ, వడ్డెర, నాయి బ్రహ్మణ ఇతర కులాల వారిని కలుపుకుని ఉద్యమానికి సద్దమవుతామన్నారు.ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత చేప ప్లిలు కాలానికి అనుగుణంగా పోయకుండా ఇష్టం వచ్చినప్పుడు పంపిణీ చేయడం ద్వారా చేపలు పెరిగే ప్రసక్తే లేదని ఇప్పుడు వచ్చేది చలికాలమని ఈ కాలంలో చేప పెరగదని ఎండకాలం చేపలు ఎక్కడ పెరుగుతాయని ఇక్కడ అందుకే ప్రభుత్వం సకాలంలో మత్స్య పరిశ్రమకు సహకార సంఘాలలో డబ్బు జమ చేస్తే చేప పిల్లలు పోసుకోవడం జరుగుతుందన్నారు. గంగపుత్ర, మత్స్యకారులకు ప్రభుత్వాలు ఏదో తూతూమంత్రంగా ఎప్పుడో ఒకసారి సబ్సిడిలో వలలను, తెప్పలను పంపిణీ చేస్తున్నాయని అలా కాకుండా వలలను, తెప్పలను ప్రతి సంవత్సరం సబ్సిడీ రూపంలో ఇవ్వాలని తీర్మానించారు. జగిత్యాల జిల్లాలో గంగపుత్ర, మత్స్య కారులకు ప్రభు త్వాలు ఎటువంటి మార్కెట్ సదుపా యాలను కల్పించడం లేదని అలాగే చేపలను మధ్య దళారుల వల్ల తక్కువ ధరలకు అమ్మి మత్స్యకారులు నష్టపోతు న్నారా న్నారు. అలా కాకుండా ప్రభు త్వమే ఒక మార్కెటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయవలసిందిగా తీర్మా నించారు. మెట్‌పల్లి మండలంలో గంగపుత్ర సభ్యులు మీటింగ్ నిర్వహించు కోవడానికి సరైన హాల్స్ లేవని ప్రభుత్వం గంగపుత్రుల సంఘ భవనాన్ని నిర్మించాల్సిందిగా తీర్మానించారు. కొన్ని సంవత్సరాల నుండి పార్లమెంట్ పెండింగ్‌లో ఉన్న గంగపుత్రుల ఎస్టి బిల్‌ని కేంద్ర ప్రభుత్వం పాస్ చేయాలని ఇందులో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుంకెట విజయ్, ప్రధాన కార్యదర్శి కంతి హరికుమార్, సహాయ కార్యదర్శి మైలారం నరేష్, అని ్న గ్రామాల గంగపుత్ర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## తడిపొడి చెత్తపై మున్సిపల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టణంలోని 6, 17 వార్డులలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి చెత్త సేకరణ ఆటోలో వేయాలని శుక్రవారం మెట్‌పల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో కమీషనర్ రాజ్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మెట్‌ఫల్లి పురపాలక సంఘ, పట్టణ ప్రజలు సహకరించి ఉత్తమ మున్సిపాలిటిగా పేరు తెచ్చేలా పట్టణ ప్రజలు, మహిళలు, పారిశుద్ధ్య కార్మికులు సహకరించాలని, తడిపొడి చెత్త సేకరణలో తప్పకుండా ఆకుపచ్చ డబ్బాలో తడిచెత్తను, నీలం రంగు డబ్బాలో పొడి చెత్తను వేసి పరిశుభ్రమైన ఆరోగ్యవంతమైన మున్సిపాలిటిగా పేరు తేవడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వాతావరణ పరిస్థితులు డెంగ్యూ, ఇతరత్రా విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని మున్సిపల్ సిబ్బంది సాయంతో వార్డులో వచ్చే ఆటో తడిచెత్త, పొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇవ్వాలన్నారు. వార్డులో ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్తను వేర్వేరు చేసి మున్సిపల్ ఆటో కార్మికులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగారాణి, జ్యోతి, ముజిబ్, నిజాం, ప్రజలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలో నాటుసారాయి తయారీ, విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

### -మెట్‌పల్లి ఎక్సైజ్ సిఐ రాధ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలో నాటుసారాయి తయారీ, విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోబడునని మెట్‌పల్లి ఎక్సైజ్ సిఐ రాధ తెలిపారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ పరిధిలోని మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గ్రామానికి చెందిన గోరుమంతుల ఆశోక్ అనే వ్యక్తి గతంలో నాటుసారాయి అమ్ముతూ పట్టుబడగా కేసు నమోదు చేసి గత ఫిబ్రవరిలో బైండోవర్ చేశామని, భవిష్యత్‌లో మళ్ళీ నాటుసారాయి అమ్ముతూ పట్టుబడితే ఒక లక్ష రూ.ల జరిమానా లేదా ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. అయినా గోరుమంతుల ఆశోక్ అనే వ్యక్తి తన ధోరణి మార్చుకోకుండా మరల నాటుసారాయి అమ్ముతూ ఈనెల 17న పట్టుబడగా, ఆధికారులు కేసు నమోదు చేసి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు అతనికి ఒక లక్షరూ.ల జరిమానా విధించగా నిర్ణీత గడువులోగా జరిమానా రుసుము కట్టనందున తహసీల్దార్ మెట్‌పల్లి గోరుమంతుల ఆశోక్‌కు జైలు శిక్ష విధించి కరీంనగర్ జిల్లా కారాగారానికి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నాటుసారాయి తయారీ, అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఏ గ్రేడ్ ధాన్యానికి రూ: 2060, బిగ్రేడ్ 2040

### కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపిపి, జడ్పీటీసీ ఫ్యాక్స్ 11, ఐకేపీ 03, డీసీఎంఎస్ 03తో కలిపి 17 కేంద్రాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో పదిహేడు గ్రామాల్లోని రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు మండల వ్యాప్తంగా శుక్రవారం రోజున ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు కేంద్రాలకు నాణ్యమైన, తాలు లేకుండా తెచ్చే ధాన్యానికి ఒక క్వింటాళు మద్దతు ధర ఏ గ్రేడ్ రూ :2060, బీ గ్రేడ్ రూ: 2040 ధరగా నిర్ణయించినట్లు వారు తెలిపారు. మండల వ్యాప్తంగా సింగింల్‌విండో 11కేంద్రాలు, ఐకేపీ 03, డీసీఎంఎస్ 03 కేంద్రాలు అయా గ్రామాల సర్పంచ్, ఎంపిటీసీ, సింగిల్ విండో డైరెక్టర్ల చేతుల మీదుగా కేంద్రాలను ప్రారం భించారు. సింగిల్‌విండో బొమ్మనపల్లి ప్రారంభి ంచాల్సి ఉండగా, డీసీఎంఎస్ రేకొండ గ్రామంలో కూడా ప్రారంభం కావాల్సి ఉన్నది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఎస్సై దాస సుధాకర్, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, ఐకేపీ ఏపీఎం మట్టెల సంపత్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, డీసీఎంస్ నిర్వాహకులు కూనచ్చుల మహేందర్, సర్పంచ్‌లు బెజ్జంకి లక్ష్మన్, శ్రీమూర్తి రమేష్, నాగెల్లి వకుళ, ఎంపిటీసీ మెడబోయిన తిరుపతి, రైసస జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, డైరెక్టర్లు చిటుమల్ల శ్రీనివాస్, తాళ్లపెల్లి తిరుపతి, పోతరవేని శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపిటీసీలు, వార్డు సభ్యులు, సీఈఓ కాటం నర్సయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గత సీజన్‌లో కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన రైతుల ధాన్యానికి సంబంధించిన డబ్బులు సకాలంలో ఇవ్వలేదని, ఈ సీజన్‌లో కూడా మళ్ళీ అలానే జరకుండా అధికారులు, కేంద్రాల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రైతులు కోరుతున్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - పిఎసిఎస్ చైర్మన్ కౌరు సుగుణాకర్‌రెడ్డి



**హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని తుమ్మనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు కౌరు సుగుణాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామంలో పిఎసిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సీడ్ బౌల్ అఫ్ ఇండియాగా ఎదిగిందని అన్నారు. రాష్ట్రంలోని రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుంది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని తెలిపారు. రైతుల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధి దేశంలో మరే నాయకునికి లేదని, వ్యవసాయ రంగంలో అనేక మార్పులు తీసుకొని వచ్చి రైతు శ్రేయస్సు కోసం రైతు భీమా, రైతు బంధు, వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటు ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పరాజ్, డైరెక్టర్ పాకాల నారాయణరెడ్డి, బొనగిరి శంకర్, రాజు, హమాలి సంఘం అధ్యక్షులు ముద్రవేణి శ్రీధర్, ముద్రవేణి సదానందం, ఇజ్జిరిగి మల్లికార్జున్, గాలిబు చంద్రమౌళి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -ఎంపీపీ చంద్రయ్య

**కోనరావుపేట, ప్రభాతవార్త** ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ ఎంపీపీ చంద్రయ్య కోరారు. శుక్రవారం మండలంలోని కనగర్తి, బావుసాయిపేట గ్రామాల్లో కోనరావుపేట సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, రైతులు ఆధైర్యపడోద్దన్నారు. కేంద్రాల్లో తూకం చేసే సమయంలో ఎవరికి పైసలు ఇవ్వద్దన్నారు. కేంద్రానికి ధాన్యం తేచ్చే సమయంలో తాలు, తేమ చూసుకోని తీసుకవస్తే, వెంటనే తూకం వేసేందుకు వీలుటుం దన్నారు. అంతేకాకుండా మిల్లులు తరలించిన తర్వాత కూడా ధాన్యంకు ఎలాంటి కోతలు విధించ కుండా ఉంటుం దన్నారు. కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యంఉ తీసుక వెళ్లేందుకు లారీలు అందుబాటుల లేకపోతే రైతుల ట్రాక్టర్ల సహాయంతో తరలిస్తే కిరాయి చెల్లిస్తా మన్నారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, ప్యాక్స్ చైర్మన్ బండనర్సయ్యయాదవ్, సర్పంచ్‌లు అనుపాటి భారతి, గంగాధర్, వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# దర్జాగా ప్రభుత్వ నాళా కబ్జా



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలో విలీన గ్రామమైన పెద్దూరులో ప్రధాన రహదారి వెంబడి నిర్మాణాలు విలీనం అవుతుంది అనగానే గ్రామపంచాయతీ కారోబార్ వద్ద నుండి అనుమతులు తీసుకున్నవి కొన్ని ఉన్నాయి. 129 సర్వే నెంబర్లు 26 గుంటలు గౌస్‌ద్దీన్ అనే వ్యక్తికి ఉంది. దానిలో సిరిసిల్ల పట్టణ పురపాలక సంఘం, ఇతని స్థలం ఆనుకొని ఉన్న ప్రభుత్వ నాళాను కలుపుకొని జీకే ఫంక్షన్ హాల్ నిర్మించాడు. సిరిసిల్ల మున్సిపల్‌లో ఒకరు ఫిర్యాదు చేయగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వెళ్లి పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు కూడా తీసుకెళ్లారు. వారు కూడా సర్వే చేసి నాళాను కబ్జా చేశారు అని తేల్చారు. దాంతో మున్సిపల్ అధికారులు ప్రహారీ గోడను కూల్చారు. దీనికి ముందు 145 సర్వే నెంబర్లో 10 ఫీట్ల వెడల్పుతో నాళా ఉంది. కింది సర్వే నెంబర్‌లో ఉన్న ఫంక్షన్ హాల్ వరకు వెళ్లే సరికి నాళా ఆక్రమణకు గురై కనిపించకుండా పోయింది. సర్వే నెంబర్ ఆనుకొని ఉండడంతో జీకే ఫంక్షన్ హాల్‌కు మరింత కలిసి వచ్చిన భూమి ధర ఇప్పటికి ఓపెన్ మార్కెట్‌లో 15 లక్షల గుంట చొప్పున పలుకుతుంది. అకనకడ 10 ఫీట్ల పొడవుతో ఆనుకున్న నాళా సుమారు 5 నుంచి 6 గుంటల భూమి వరకు ఉంటుంది. ప్రభుత్వ నాళా నఉండి పై నుండి వర్షాలు పడ్డప్పుడు వరద ఈ నాళా గుండా ప్రవహించి కింది చెరువులో ప్రవాహం కలుస్తుంది. దీన్ని అధికారులు పట్టించుకోని యెడల భారీ వర్షాలు పడ్డప్పుడు వరదలతో ప్రజలకు భారీ నష్టం కలిగే అవకాశం ఉంటుంది. దీనిలో కొందరి వ్యక్తులకు లక్షల్లో ముడుపులు అందాయని సమాచారం. సిరిసిల్ల పట్టణంలో గత సంవత్సరం ఈ సంవత్సరం భారీ వర్షాలు పడ్డప్పుడు ఇండ్లలోకి నీరు వచ్చి నీళ్లలోనే ఉన్నారు. వెంటనే ప్రభుత్వ నాళా గుర్తించిన అధికారులు అక్రమ కట్టడాన్ని




తొలగించాలని సంబంధిత అధికారులు జాప్యం చేయకుండా నాళాకు అడ్డుగా ఉన్న అడ్డంకులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.




# కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా కార్యదర్శిగా సురేశ్

### - నియామాక పత్రాన్ని అందించిన శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త**



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్‌బిసి సెల్ కార్యదర్శిగా మంథనికి చెందిన మంథని సురేశ్‌ను నియమించగా శుక్రవారం ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు క్యాంపు కార్యాలయంలో నియామాక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో బిసిసెల్ ప్రధానంగా రానున్న ఎన్నికల్లో కృషిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కార్యదర్శిగా బిసిలను ఏకతాటిపైకి తీసుకవచ్చి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సురేశ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, మంథని డివిజన్ బిసి అధ్యక్షుడు గోటికార్ కిషన్, మంథని పట్ణణ అద్యక్షుడు బండారి ప్రసాద్, నాయకులు ఓడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, పోలు శివ, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, శశిబూషణ్‌కాచే, రావికంటి సతీష్, కుడుదుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గెల్లు శ్రీనివాస్

**హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని పెద్ద పాపయ్య పల్లి గ్రామ వార్డు సభ్యులు పోసు శ్రీనివాస్ కుమారుడు పోసు మణిదీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం హుజూ రాబాద్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట సర్పంచ్ దయాకర్, హుజూరాబాద్ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు సంగెం ఐలయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పొనగంటి మల్లయ్య, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్, టిఆర్ఎస్వీ నాయకులు అవుల తిరుపతి, పర్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### సెర్ప్ మార్కెటింగ్ బుక్

# కీపర్స్‌కి టాబ్ డేటా ఎంట్రీపై శిక్షణ తరగతులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో శుక్రవారం జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల సెర్ప్ మార్కెటింగ్ కొనుగోలు కేంద్రాల సిబ్బందికి టాబ్ డేటా ఎంట్రీపై శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షకుడు వై. కళ్యాణ్ మాట్లాడుతూ టాబ్ డేటా ఎంట్రీ చేసే సమయంలో జాగ్రత్తగా రైతు వివరాలు నమోదు చేయాలని, ఆ రైతుకి సంబంధించిన ఆధార్, పట్టాపాస్ బుక్, బ్యాంక్ ఖాతా వివరాలు నమోదు చేయాలని, అందుకోసం కేంద్రంలో ధాన్యం పోసే ముందే మూడు రకాల డాక్యుమెంట్లు తప్పనిసరిగా తీసుకోవాలని, అలాగే ఆధార్‌తో అనుసంధానం అయిన ఫోన్ నెంబర్ తీసుకోవాలని అలాగే రోజు వారి కొనుగోలు, షిప్టింగ్ వివరాలు టాబ్‌లో నమోదు చేయాలని అన్నారు. ఎపియం వి. గంగాధర్, సిసిలు గంగారం, రవీంధర్, విద్యసాగర్, సంతోష్, రూరల్, అర్బన్ మండలాలకు చెందిన 23 కేంద్రాల సిబ్బంది హాజరయ్యారు.

### నూతన ఎస్ఐ మహేందర్‌కు

# సన్మానం

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌కు బసంత్ నగర్‌లో విధులు నిర్వహించి బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఏ. మహేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి బొకే అందజేసి వారిని ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, రైతు సమన్వయసమితి మండల అధ్యక్షులు కావేటి రాజు, జిల్లా గౌడ సంఘం నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి జిల్లా తిరుపతి, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, సర్పంచ్ అంకం రమేష్, నాయకులు పింగిళి మల్లారెడ్డి, బైరీ రవి, చర్లపల్లి రమేష్, జెసిపి రమేష్, రాచర్ల రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పరాధీనుల పాలైనా ప్రభుత్వ భూమి స్వాధీనం

వార్త కథనానికి స్పందన

**- కబ్జా చెర నుంచి భూమిని విడిపించిన ఆర్డీవో**

**- ప్రభుత్వ కబ్జా చేస్తే కఠిన చర్యలు - వేములవాడ ఆర్డీవో పవన్‌కుమార్**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రభుత్వం భూమిని కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వేములవాడ ఆర్డీవో పవన్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని ధర్మారం గ్రామంలో కబ్జా కోరల్లో చిక్కున్న భూమిని పరిశీలించి, వాటిని స్వాధీనం చేసుకోవాలనీ రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఈ నెల 2న 'వార్త' దినపత్రికలో ప్రభుత్వ భూమి కబ్జా అనే శీర్షిక ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు వేములవాడ ఆర్డీవో పవన్‌కుమార్ కబ్జాకు గురైనా భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పవన్‌కుమార్ మాట్లాడుతూ 647 సర్వే నెంబర్‌లో 77-09 ఎకరాలలు గల భూమి ఉండగా, అందులో నుంచి 61 ఎకరాల భూమి మల్కపేట రిజార్వయర్‌లో ముంపుకు గురైందన్నారు. మిగితా 16 ఎకరాల 19 గుంటలో 1-24 గుంటలు, మరో 24 గుంటల భూమికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. మిగితా భూమి కబ్జాకు గురైందనీ తమ ప్రాథమిక దర్యాప్తులో



తెలిందన్నారు. అందులో మల్లేశం అనే వ్యక్తి సాగుచేస్తున్నట్లు గుర్తించమన్నారు. వెంటనే ఆ భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలనీ సర్వేయర్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. కాగా కబ్జాలో ఉన్న వ్యక్తి వద్ద ఎలాంటి కాగితాలు ఉన్న ఆఫీస్‌కు తీసుకరావలన్నారు. ఎవరైనా ప్రభుత్వను స్వాధీనం చేసుకోవాలనీ చూస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఇంకా ఏమైనా ప్రభుత్వ భూమి పరులు పాలైతే వెంటనే సర్వే చేయించాలనీ తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. 820 సర్వే నెంబర్ భూమిని కూడా పరిశించారు. ప్రభుత్వ భూమిలో హద్దులు ఏర్పాటు చేస్తున్న సమయంలో కబ్జాదారులు సహకరించాలనీ, లేని పక్షంలో వారి పై కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఉంటే వెంటనే గుర్తించి, నిరుపేదలైనా బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు పంచాలనీ, లేని పక్షంలో ప్రభుత్వంకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలనీ సర్పంచ్ గున్నాల అరుణ లక్ష్మన్ ఆర్డీవో దృష్టికి తీసుకవెళ్లారు. ఆయన వెంట తహసీల్దార్ నరేందర్, సర్వేయర్ కుమార్,నాయకులు గున్నాల లక్ష్మన్,గ్రామస్తులు ఉన్నారు.

# సర్పంచుల ఆత్మహత్యలపై ప్రభుత్వాన్ని నిలదీయండి

**- నిధుల్లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన**

**- వైయస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిలకు సర్పంచ్ శోభారాణి వినతిపత్రం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** గ్రామపంచాయితీలకు ప్రభుత్వాలు నిధుల విడుదలలో జాప్యం చేస్తుండడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని నిధులు విడుదల చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలను జిల్లా పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షురాలు,పెగడపల్లి మండలం బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి కోరారు. వైఎస్సార్ ప్రజాప్రస్థానం పేరిట షర్మిల చేపట్టిన పాదయాత్రలో భాగంగా శుక్రవారం సర్పంచ్ శోభారాణి వైఎస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిలను జగిత్యాల జిల్లా రాయపట్నంలో కలిసి సర్పంచులు ఎదుర్కుంటున్న ఇబ్బందులు,గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి,సర్పంచ్‌ల ఆత్మహత్యలు తదితర సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో అప్పు చేసి సర్పంచులు అభివృద్ధి పనులు చేస్తే నెలలు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో మనస్తాపానికి గురై కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వినతిపత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా జరుగకుండా నిధులు విడుదల చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని షర్మిలను కోరామని శోభారాణి తెలిపారు. ఇటీవలే జగిత్యాల జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ సర్పంచ్ సంతోష్ ఆత్మహత్య చేసుకున్నాడని దాంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని,అలాగే తెలంగాణలో చాలా మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని వీటిపై ప్రభుత్వాలను నిలదీయాలని షర్మిలకు సూచించానని శోభారాణి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయితీలకు నెల నెల నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుండడం వల్ల సిబ్బందికి జీతాలకు,ట్రాక్టర్ కిస్తులు,ఇతర అవసరాలకు డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,నిధిలేని పరిస్థితుల్లో సర్పంచులు,స్వంతంగా ఖర్చులు పెడుతున్నారని,ఇందుకేనా మనం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ అని వాపోయారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు ఇచ్చిన నిధులను దారిమల్లీస్తూ అభివృద్ధిని అడ్డుకుంటుందని,వెంటనే వాడుకున్న కేంద్రం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు రావాల్సిన నిధులను ఆపాలని గ్రామ పంచాయితీ సమస్యలపై నిలదీయాలని షర్మిలను కోరినట్లు శోభారాణి తెలిపారు.

# డబుల్ బెడ్‌రూం ఇళ్ళకు ఆ నలుగురు అర్హులు కాదా




**- వారు అర్హులేనన్న సర్పంచ్**

**- ఎలాంటి ధృవీకరణ పత్రాలు లేనందున ఖాళీ చేయాల్సిందేనన్న రెవెన్యూ అధికారులు**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ళను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించి గతంలోనే పంపిణీ చేయగా ఇంకా అయిదు ఇళ్ళు మిగిలి ఉండడంతో నిరుపేదలైన నలుగురు నాలుగు ఇళ్ళనే మాకే కేటాయించారని ఆ ఇళ్ళలోకి వెళ్ళి నివాసం ఉండగా రెవెన్యూ అధికారులు సందర్శించి పూర్వాపరాలు పరిశీలించి ఖాళీ చేయాలని చెప్పినట్లుగా అక్కడి ప్రజలు తెలిపారు. గతంలో పంపిణీ చేసిన వాటిలోను పదుల సంఖ్యలో అనర్హులు ఉన్నట్లుగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా కొందరికి ఇచ్చారని బహిరంగంగానే ప్రజలు ముచ్చటిస్తున్నారు. కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసి పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళ కల నెరవేర్చాలని మంత్రి కేటిఆర్ త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయించితన స్వహస్తాలతో వాటిని ప్రారంభించగా కొందరి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది అనర్హులకు కేటాయించినట్లుగా ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. తక్షణమే ఎంక్వైరీ చేసి అనర్హులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ళను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అర్హులకు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఫిర్యాదు మేరకే సందర్శించాం...:** ఇట్టి విషయమై ఇంచార్జి తహసీల్దార్ సురేష్ కుమార్‌ను వివరణ కోరగా డబుల్ బెడ్‌రూం ఇళ్ళలో మిగిలిన అయిదు ఇళ్ళకు గాను నాలుగు ఇళ్లను మాకే కేటాయించారని చెబుతూ నాలుగు కుటుంబాలు అందులో నివాసం ఉంటున్నారని మా దృష్టికి రాగా పోలీసు వారితో కలిసి వెళ్ళి వారిని విచారణ చేయగా వారి వద్ద ఎలాంటి ధృవపత్రాలు లేవని తెలిపినందున రెండు ఇళ్ళను స్వాధీనం చేసుకుని తాళం వేశామని మరో రెండు ఇళ్ళను ఖాళీ చేయాలని సూచించామని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పై అధికారుల సూచనలతో అర్హులైన లబ్ధిదారులకు కేటాయిస్తామని చెప్పామని తెలిపారు. ఏవైనా ఫిర్యాదులు అందాయ అని ప్రశ్నించగా ఫిర్యాదు అందడం వల్లే పరిశీలించామని తెలిపారు.



### ఆ నలుగురు అర్హులే...:

**ఇదే విషయమై సర్పంచ్ గాండ్ల సుమతిని వివరణ** కోరగా ఆ నలుగురు డబుల్ బెడ్‌రూం ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్న వారేనని మొదటి లిస్టులో రెండవ లిస్టులో పేర్లు వచ్చిన వారేనని తహసీల్దార్ ఆరోగ్యం బాగోలేకపోవడంతో ప్రొసీడింగ్ కాపీ లేటయ్యిందని గతంలోనే వారు అర్హులుగా గ్రామ పంచాయతీలో తీర్మాణం కూడా చేసినట్లుగా తెలిపారు. తమపై ఆరోపణలు, దుష్ప్రచారాలు చేస్తున్న వారు నిరూపించాలని నిరాధారమైన ఆరోపణలు చేయవద్దని హితవు పలికారు.




# పచ్చని చెట్ల నరికివేతపై విచారణ లోగుట్టు విప్పేదెవ్వరు.?

**- చెట్ల నరికివేతపై విచారణ చేపడుతాం..డిఎఫ్ఓ**

**రామగిరి, నవంబర్04, ప్రభాతవార్త:** విద్యాలయాల్లో పచ్చదనం పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంటే మరో వైపు సంబంధిత అధికారుల, ప్రజాప్రతినిధుల అనాలోచిత నిర్ణయాలు పర్యావరణానికి శాపంగా మారుతున్నాయి. దానికి నిదర్శనమే 10రోజుల క్రితం (23న ఆదివారం) రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాల్లో నరికివేత. అయితే దీనిపై వచ్చిన వార్త కథనంతో స్పందించిన రామగిరి ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు విచారణలు చేప్పాట్టారు. అయితే ఈ విచారణ లోతుగా జరుగలేదని, ఈ విచారణ అనేక అనుమానాలకు తావ్విస్తోంది పలువురు పర్యవరణ ప్రేమికుల నుంచి వ్యక్తమైతున్నాయి. ఈ పాఠశాల్లో నరికివేసిన 5చెట్లకుపై వేప చెట్లుతో పాటు, మరి కొన్ని చెట్లను నరికివేసినట్లు తెలుస్తోంది. అయితే నరికివేతకు సంబంధించి సంబంధిత ఫారెస్టు శాఖ అనుమతులులేవని పలువురు పర్యవరణ ప్రేమికుల నుంచి అనుమానాలు వ్యక్తమైతున్నాయి. కాగా దీనిపై పూర్తి వివరాలకు శుక్రవారం (జిల్లా డిఈఓ) జిల్లా విద్యాధికారిని మాధవిని వివరణ అడుగగా ఈ పచ్చని చెట్ల నరికివేతపై విచారణపై విచారణను ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు పూర్తి చేస్తున్నారని, దీనిపై సంబంధిత ఎంఈఓను సంప్రదించాలన్నారు. కాగా గత విచారణ రోజే ఎంఈఓ వివరణ అడుగగా చెట్ల నరికివేతకు పాఠశాల అభివృద్ధి కమీటి (ఎస్ఎంసీ) ఛైర్మెన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలిసి తీసుకున్న నిర్ణయం (తీర్మాణం) సరిపోతుందా.? సంబంధించి సంబంధిత ఫారెస్టు శాఖ అనుమతులు అవసరం లేదా.? అని ఎంఈఓను అడుగగా ఆ విషయం తనకు తెలియదని తేల్చిచెప్పడం తేలిసిందే.

### చెట్ల నరికివేతపై విచారణ చేపడుతాం..డిఎఫ్ఓ

దీనిపై జిల్లా డిఎఫ్ఓ శివయ్యను వివరణ అడుగగా మండలంలోని చందనాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాల్లో నరికివేత విసం తమ దృష్టికి రాలేదని, తాము పచ్చనివి ఎన్ని చెట్లు, ఏంఏం చెట్లు నరికివేశారో, విచారింస్తామని ఆయన తెలిపారు. ఈ ఫారెస్టు శాఖ జిల్లా అధికారి విచారణలో పచ్చని చెట్ల నరికివేతపై విచారణ లోగుట్టు బయటపడటం ఖాయమని పలువురు పర్యవరణ ప్రేమికుల నుంచి వ్యక్తమైతుంది. అదే విధంగా ఫారెస్టు అనుమతులు లేకుండా చెట్లను నరికివేసి వారిపై ఏలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.


(ఫైల్ ఫోటో)

# మల్టీ సౌండ్ హారన్‌లను వినియోగిస్తే కేసులు నమోదు

**- పెద్దపల్లి ఎసిపి సారంగపాణి**

**పాలకుర్తి, ప్రభాతవార్త:** మల్టీ సౌండ్ హారన్స్ ఉపయోగించి వాయు కాలుష్యానికి పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ఎసిపి సాదుల సారంగపాణి పేర్కొన్నారు. శుక్రవారం బసంతనగర్ టోల్‌ప్లాజా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల హారన్ల ధ్వనులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, మల్టి హారన్స్ ఉపయోగించి ధ్వని కాలుష్యానికి పాల్పడటమే కాకుండా తోటి వాహన చోధకులను భయబ్రాంతులకు గురి చేయడం ఆక్షేపనీయమని అన్నారు. మోటార్ వాహన చట్ట ప్రకారం వాహనాలకు ఉన్న హారన్స్ మాత్రమే వాడాలని, మల్టీ హారన్స్ వాడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈతనిఖీల్లో పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, బసంతనగర్ ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## రైతులు సంప్రదాయ పంటల వైపు
# మొగ్గు చూపాలి

**- కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావు**

*కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త :*



రైతులు సంప్రదాయ పంటల సాగు వైపు మొగ్గుచూపాలని కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ పొల్సాని సుగుణాకర్‌రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాలులో కిసాన్ గ్రామీణ మేళా రెండవ రోజు కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రానికి చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అధునిక వ్యవసాయ పద్దతులు, చేపలు, గొర్రెల పెంపకం, పాల ఉత్పత్తుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావు మాట్లాడుతూ... తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి లాభాలు సాధించే పంటలపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. గతంలో అనేక రకాల పంటలు రైతులు పండించే వాళ్లని, ప్రస్తుతం కొన్ని పంటలకే పరిమితం అయ్యారని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి నేల రకానికి అనుగుణంగా పంటలు పండించాలన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలు అయిన ఫామాయిల్ సాగు, వేదురు బొంగుల పెంపకం, డైరి ఉత్పత్తులు, చేపల పెంపకం వైపు మొగ్గు చూపాలని పేర్కొన్నారు. నూతన వ్యవసాయ పద్దతులు ఎప్పటికప్పుడు తెలుసుకొని పంటలు పండించాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన ఓదెలు, లింగంపల్లి శంకర్, దుర్గం మారుతి, హరికుమార్‌గౌడ్, డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ రామకృష్ణ, మంజీరా ఆక్వా టెక్నాలజీ డాక్టర్ ప్రభాకర్, ఆక్వా జమ్మికుంట ఫిషరీస్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి సన్నిధిలో
# కార్తీకమాస ఉత్సవాలు

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



ఈనెల 7న రాములోరి సన్నిధిలో అనంత చతుర్దశి సందర్భంగా స్వామి వార్లకు ప్రత్యేక అభిషేక ములు, అర్చనలు, కార్తీక దీపోత్సవము నిర్వ హించ బడునని ఆలయ ఈఓ కందుల సుధాకర్ తెలిపారు. మరుసటి రోజు మంగళవారం 8న చంద్ర గ్రహణము సంభవించు చున్నందున నిత్య ఆరాధనతో పాటు మహా నివేదన నిర్వహించి ఉదయం 7 గంటలకు స్వామివారి ప్రధాన దేవాలయంతో పాటుగా గ్రామ దేవాలయంను కూడా ద్వారా బంధనము అలాగే గ్రాహనానంతరం మహా సంప్రోక్షణ చేయబడునని తెలిపారు. బుధవారం 9న ఉదయం 6 గంటల నుండి స్వామి వార్లకు యదావిధిగా అభిషేకం జరిపిన పిదప అన్ని ఆర్జిత సేవలు ప్రారంభమవుతాయని తెలియజేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆరెపల్లి మోహన్

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మానకొండూరు గ్రామానికి చఎందిన జంగిలి శ్రీనివాస్ ఆపరేటర్ ఇటీవల రైస్ మిల్ బాయిలర్ లో పడి మృతి చెందారు. శుక్రవారం మాన కొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# భారత్ జోడో యాత్రతో అధిష్టానానికి మరింత దగ్గరైన శ్రీధర్‌బాబు

**- కర్నాటక, తెలంగాణలో రాహూల్ వెంటే ఏఐసిసి కార్యదర్శి**

*మంథని - ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీకి తిరిగి పూర్వ వైభవం తీసుకరావటానికి కాంగ్రెస్ అదినేత రాహూల్ గాంధీ కన్యకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో పాద యాత్రను ప్రతిష్టాత్మకంగా చేపట్టగా కర్నాటక రాష్ట్ర కాం గ్రెస్ ఇంఛార్జీగా ఏఐసిసి కార్యదర్శిగా ఉన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కర్నాటక నుండి తెలంగాణ వరకు అన్ని తానై భారత్ జోడో యాత్రను ముందు తీసుకవెలుతూ రాహూల్ గాంధీ వెంటే పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ అదిష్టానానికి మరింత దగ్గరైనాడు. భారత్ జోడో యాత్ర తమిళనాడు నుండి కర్నాటకలోకి ప్రవేశించి నాటినుండి తెలంగాణలోకి ప్రవేశించే వరకు అదేవిదంగా తెలంగాణలో సైతం ప్రస్తుతం జరుగుతున్న పాదయాత్రలో కూడ రాహూల్ గాంధీ వెంటే నడుతూ జోడ యాత్రలో ముందుకు సాగుతున్నారు. కర్నాటకలోని బళ్లారి ప్రాంతానికి రాహూల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేరుకున్న సందర్భంగా 1000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి అయిన సందర్భంగా మంథనికి చెందిన శివరామకృష్ణ త్రీడి ఆర్టిస్టు కళాకారునితో ప్రత్యేకంగా వెయ్యికిలోమీటర్ల మార్కును ఏర్పాటు చేసి దానిపైన రాహూల్‌గాంధీని నిలబెట్టడంతో రాహూల్‌గాంధీ ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏఐసిసి కార్యదర్శి హో దాలో తెలంగాణలో, కర్నాటక ఇంఛార్జీగా కర్నాటకలో శ్రీధర్‌బాబు రాహూల్ గాంధీ వెన్నంటి పాదయాత్రలో ఉన్నారు. అదేవిధంగా ఒక పక్క పాదయాత్రలో నడుస్తూ మద్యలో మునుగోడు ఉప ఎన్నికలో ప్రచారం నిర్వ హించారు. తమ నాయకుడు ఏఐసిసి కార్యదర్శి హోదాలో అదేవిధంగా కర్నాటక రాష్ట్ర కాం గ్రెస్ ఇంఛార్జీ హోదాలో భారత్ జోడో యాత్రలో రాహూల్‌గాంధీ వెన్నంటి నడచి అధిస్టానం దృష్టిలో ప్రత్యేక స్థానం సంపాదంచిన ఎమ్మె ల్యే శ్రీధర్‌బాబును మంథని నియోజక వర్గ ంలోని కాం గ్రెస్ కార్యకర్తలు, అభిమానులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# రైతులు పండించిన చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు టిఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. మెట్‌పల్లి మండలంలోని చిట్టాపూర్, మెట్లచిట్టాపూర్, జగ్గాసాగర్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో, ఐకెపిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు, సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు పెట్టుబడి సహాయంగా రైతు బంధు పథకం ద్వారా వారి ఖాతాల్లో నగదు జమ చేసిందని, గత ప్రభుత్వాల వల్ల రైతాంగం చాలా నష్టపోయిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ రైతును రాజుగా చూడాలని రైతుల సంక్షేమం కోసం అనేక పథకాఉ తీసుకవచ్చి పెట్టుబడి సహాయం కింద రైతు బంధు, రైతు భీమా పథకాలు తీసుకొచ్చి పెట్టుబడి సహాయం కింద రైతుబంధు, రైతు భీమా రైతులకు ఉచిత 24గం.ల కరెంట్, మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారాని తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లు, పాక్స్ సెంటర్లలో ధాన్యాన్ని అమ్మాలని గ్రేడు ఏ రకం ధాన్యానికి రూ.2060 మద్ధతు ధర ఉందని, సాధారణ రకంకు రూ.2400ల మద్ధతు ధరను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, వార్డు సభ్యులు, ఐకెపి నిర్వహకులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు, నిరుద్యోగులకు అండగా నేనుంటా

**- పోలీసు ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థులతో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

*మంథని - ప్రభాతవార్త*





మంథని నియోజకవర్గంలోని నిరుద్యోగులకు, విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటానని నిరుద్యోగుల అభ్యున్నతి కోసం నిరంతరం వారికి సహకారం అందిస్తానని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. మన ఊరు మన కోచింగ్ సెంటర్ ద్వార 60రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇప్పించిన తరువాత రాతపరీక్షల్లో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు ఎంపికైన 150మంది అభ్య ర్థులకు నిర్వహించే వివిధ ఈవెంట్లకు సంబంధించిన శిక్షణ శిబిరానికి శుక్రవారం వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో తాము ఏర్పాటు చేసిన మన ఊరు మన కోచింగ్ సెంటర్‌ద్వార 60 రోజుల పాటు ఉచితంగా శిక్షణ పొంది రాత పరీక్షల్లో ఉత్తీర్ణ కావటం చాలా ఆనందంగా ఉందన్నారు. అదే విదంగా ఉత్తీర్ణులైన 150మంది అభ్య ర్థులకు నిపుణులైన వారితో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉచితంగా ఈవెంట్లకు సంబం ధించిన శిక్షణ ఇవ్వటం జరుగు తుంద న్నారు. చదువు కున్న యువతీ యువకులను ప్రోత్స హించటమే నాలక్ష్యమని ఆయన అన్నారు. రాత పరీక్షల్లో ఎంపికైన వి దా ర్యర్థులు ఫిజికల్ పరీక్షల్లో విజేతగా నిలువటానికి మనోదైర్యంతో ఉండా లన్నారు. ప్రతిరోజు క్రీడా మైదానంలో ఈవెంట్లలో శిక్షణ పొందిన అభ్య ర్థులకు ఉచితంగా పౌష్టికాహారాన్ని అందించే ఏర్పాట్లను చేశామని దీనిని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, వేలు ్ల పోచం, సీతారామసేవాసదన్ అధ్యక్షుడు హరిబాబు, దుద్దిళ్ల గణపతి, పోలు శివతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను
# పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మోసీన్ భాయ్(మ్యాంగో ట్రేడర్)తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను,జగిత్యాల పట్టణ నాలుగో వార్డుకు చెందిన ఆటో యూనియన్ నాయకులు బాబా ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను,అలాగే అదే వార్డుకు చెందిన చిలుక వెంకయ్య భార్య ఈశ్వరమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను,జగిత్యాల పట్టణ సహారా ఉర్దూ పత్రిక రిపోర్టర్ అబిద్ భాయ్ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించి,అనంతరం మైనార్టీ నాయకులు ఖలీం అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, రీజ్వాన్, ఫిరోజ్, ఇతేమ్మద్ ఉల్ హక్,జావేద్,కుస్రు,జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటి సభ్యులు టివి సూర్యం,కౌన్సిలర్ క్యాదాసు నవీన్,నాయకులు నాగయ్య, రామ్మోహన్‌రావు, గాజుల సురేష్, శ్యామ్, రాజేశం ఉన్నారు.

# సిఐటియు మండల కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త :**
తంగళ్లపల్లి మండల కేంద్రంలో సిఐటియు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్‌లు మాట్లాడుతూ నవంబర్ 6వ తేదీన ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు సిఐటియు తంగళ్లపల్లి మండల కార్యాలయాన్ని నూతనంగా ప్రారంభించుకోవడం జరుగుతుందని రాబోయే రోజుల్లో ఈ కార్యాలయం కార్మికులందరినీ ఐక్యం చేసి వారి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమ పోరాట కేంద్రంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ కూరపాటి రమేష్ హాజరు కావడం జరుగుతుందన్నారు. ఈ కార్యాలయ ప్రారంభానికి ముందు తంగళ్లపల్లి మండలంలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పవర్లూమ్ కార్మికులు, వార్పిన్ కార్మికులు, వైపని కార్మికులు, బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీ కార్మికులు, ఆశా వర్కర్లు అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అన్నల్‌దాస్ గంగాధర్, గడ్డం ఎల్లయ్య, పోచమల్లు, గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకురాలు లింగంపల్లి కృష్ణవేణి, వార్పిన్ యూనియన్ నాయకులు అవధూత హరిదాసు, ఎలుగం రాంనారాయణ, గాజుల నరేష్, వైపని యూనియన్ నాయకులు బొల్లి పెంటయ్య, చంద్రమౌళి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 11 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్స

**ధర్మపురి, ప్రభాతవార్త :**
కంటి చూపుతో పాటు ఆర్థికంగా ఇబ్బందులతో బాధపడుతున్న 11 మంది వృద్ధులకు ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయించారు. కంటిచూపుతో ఇబ్బందిపడుతున్న బాధితులు స్థానిక లయన్స్ క్లబ్ వారిని సంప్రదించగా సదరు నిర్వాహకులు కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులను సంప్రదించి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించాలని కోరడంతో అంగీకరించగా, సదరు వృద్ధులను వాహనంలో పంపించి శస్త్ర చికిత్స నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. శస్త్ర చికిత్స అనంతరం తిరిగి వచ్చిన వారికి లయన్స్ క్లబ్ నిర్వాహకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇందారపు రామకృష్ణ, లయన్స్ క్లబ్ బాధ్యులు తిరువ సత్యనారాయణ, సంగనభట్ల దినేష్, రంగ హరినాథ్, వెంకటేశ్వర్‌రావు, పప్పుల శ్రీను, కొండ వినయ్, స్తంభంకాడి శ్యాం, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై అభిమానం

## - కుమారునికి ప్రశాంత్ నాయక్‌గా నామకరణం

**రుద్రంగి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిపై అభిమానంతో రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన గుగులోతు బాలు మంజుల కుటుంబ సభ్యులు తమ కుమారునికి ప్రశాంత్ నాయక్ అని నామకరణం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఈ నామకరణానికి జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎంపీపీ గంగం స్వరూప మహేష్, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, తెరాస మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ రాజారాం పాల్గొని బాబును ఆశీర్వదించి మంత్రి ప్రశాంత్‌రెడ్డి పేరు నామకరణం చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుండి టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నానని మొదటి నుంచి ప్రశాంత్‌రెడ్డిపై అభిమానంతో ఉన్నానని, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని ఇటీవల బాబు పుట్టడంతో మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై అభిమానంతో ప్రశాంత్ అని నామకరణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దయ్యాల కమలాకర్, నరేష్ నాయక్, లక్కాకుల రమేష్, గుగులోతు రమణయ్య, వినోద్, భూపతి, దేవా తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పట్టుదలతో చదివి రాణించాలి

## - మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు

**చందుర్తి, ప్రభాతవార్త :**
విద్యార్థులు పట్టుదలతో చదివి మరింత రాణించాలని చందుర్తి మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు అన్నారు. చందుర్తి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా తీరు, విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని ప్రత్యక్ష పరిశీలన ద్వారా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో ప్రాథమిక కనీస సామర్థ్యాలు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, భాషాపరమైన, గణిత, సామాజిక పరిసరాల విజ్ఞానాన్ని విద్యార్థుల్లో శాశ్వత అవగాహనలో ఉండే విధంగా బోధించి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో చదవడం రాయడంతో పాటు గణిత సామర్థ్యాలైన చతుర్విధ ప్రక్రియలను, శాస్త్రీయ దృక్పథం, తార్కిక ఆలోచనలను విద్యార్థుల్లో పెంపొందించాలని, దేశ భవిష్యత్తు తరగతి నాలుగు గోడల మధ్య ఉన్నదనే నానుడిని నిజం చేస్తూ ప్రతి విద్యార్థిని ఉత్తమ, ఉన్నతమైన భావిభారత పౌరునిగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ర్యాకం రవి, కటుకూరి ముఖేష్, జక్కని సాహితి, స్వప్న, మట్కం మమత, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రాజూరి భూజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# గీతా కార్మికుడి కుటుంబానికి పరామర్శ

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కొండ రాజశేఖర్‌గౌడ్(36) అనే యువకుడు గత సంవత్సరం తాటిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలపాలై మంచానికే పరిమితమై ఆరు రోజుల క్రితం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాత జార్జ్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కొండ లక్ష్మణ్‌గౌడ్, భైరగోని రమేష్‌గౌడ్, గౌతంరాజు తదితరులు పాల్గొన్నారు



# పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త :**
తంగళ్లపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో మూగజీవాల లంపి



స్కిన్ వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా సర్పంచ్ మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు మూగజీవాలకు ఈ వ్యాక్సినేషన్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షుడు శ్యాగ సురేష్, వెటర్నరీ డాక్టర్ సంతోష్ కుమార్, చిన్నలింగాపూర్ రూట్ సూపర్‌వైజర్ గుర్రం సతీష్‌రెడ్డి, వెటర్నరీ స్టాఫ్ సాగర్ సంతోష్, పాలకేంద్రం సెక్రటరీ కదిరె ఎల్లరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్యాయత్నం

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త :**
తంగళ్లపల్లి మండలంలోని బద్దెనపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పయ్యావుల రామచంద్రం అనే యువకుడు శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన కొందరు పెద్ద మనుషులు పంచాయతీల పేరిట వేధింపులకు గురిచేస్తున్నారని దీనివల్లే ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నట్లు సదరు యువకుడు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. ఓ మహిళకు సంబంధించిన పంచాయతీ విషయం సూసైడ్ యత్నానికి దారితీసినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త :**
తంగళ్లపల్లి మండలంలోని సారంపల్లి, దేశాయిపల్లి గ్రామాల్లో వరిధాన్యం



కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి దేవదాస్ మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, స్థానిక డైరెక్టర్ వెన్నమనేని శ్రీధర్‌రావు, స్థానిక సర్పంచ్ నక్కిర్తి బాలమల్లు, సారంపెల్లి ఉపసర్పంచ్ పర్శరాములు, సీఈవో బుర్ర నరేష్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం...

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలంలో మల్యాల, కట్టలింగంపేట గ్రామాలలో చందుర్తి సింగిల్విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలును శనివారం ప్రారంభిస్తున్నట్లు సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ తెలిపారు.

## మార్కెట్ కమిటి పాలకవర్గ ప్రతిపాదనాలను స్వాగతిస్తున్నాం

### - జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్

**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ మార్కెట్ కమిటి నియామకం కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి పంపిన ప్రతిపాదనలను తను స్వాగతిస్తున్నామని జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్



తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చొప్పదండిమున్సిపాలిటి వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి తో కలిసి మాట్లాడారు. కొందరు నాయకులు పాలక వర్గ ప్రతిపాదనాలు రద్దు చేయమని కోరడం, తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ చొప్పదండి పట్టణానికి సముచిత స్థానం కల్పించారని అన్నారు. గ్రామీణ ప్రాంతానికి చైర్మెన్ అవకాశం కల్పించి పట్టణప్రాంతానికి వైస్ చైర్మెన్ అవకాశం కల్పించారని అన్నారు. ప్రస్తుతం వారు అనుభవిస్తున్న పదవులు కూడా ఎమ్మెల్యే రవిశంకర్ ఇచ్చినవేనని అన్నారు. అర్ధరహితమైన ఆరోపణలు చేయడం సరికాదని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎలేటి లావణ్యతిరుపతిరెడ్డి, కొలపురి తులసమ్మ, కొత్తూరి లింగమ్మ, తొట్ల గంగమల్లయ్య, మాజీ ఎంపిటిసి చీకట్ల రాజశేఖర్, ముద్దం మల్లేశం, కొండగట్టు డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, స్వామిరెడ్డి, దాన లక్ష్మణ్, బైరగోని అనంద్, చొక్కల్ల తిరుపతి, దుబ్బాక మల్లేశం, మల్లారపు శ్యాం, కడారి వెంకటేష్, యుగేందర్, భక్తు కుమార్, కొలపురి రాజనర్సయ్య, భక్తు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రతిపాదనలు రద్దు చేయాలి

**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి జువ్వాడి వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గాన్ని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ సూచిస్తూ చేసిన ప్రతిపాదనలను తక్షణమే రద్దు చేయాలని పలువురు టిఆర్ఎస్ నాయకులు



అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ చొప్పదండికి సరియైన ప్రాధాన్యతదక్కలేదని ఆరోపించారు. పార్టీకోసం పనిచేసిన వారికి ఎమ్మెల్యే పంపిన ప్రతి పాదనలో చోటు లభించలేదని అన్నారు. ఎమ్మెల్యే స్థానికులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రతిపాదనలు రద్దు చేయకుంటే అందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మెన్ కొత్త గంగారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు నలుమాచు జ్యోతి రామకృష్ణ, కొత్తూరి మహేష్, మహేశుని సంధ్య మల్లేశం, కొత్తూరి స్వతంత్రభారతి నరేష్, నాయకులు ఎండి ఆజ్జు, ఎండి ఖాజు, గండి జీవన్, చెట్‌పల్లి పద్మ, అన్నాడి సుధాకర్ రెడ్డి, బత్తిని సంపత్, కొక్కుల రాంమోహన్, వడ్లకొండశ్రీనివాస్, కస్తూరి శ్రీదర్, రీషిరాజ్, మున్నా, రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో టిడిపి బలోపేతం

### - టిడిపి నియోజక వర్గ ఇంచార్జీ జంగం అంజయ్య

**చొప్పదండి ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అద్యక్షునిగా నూతనంగా నియామకం అయిన కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింతబలోపేతం ఆవుతుందని తెలుగుదేశం పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ జంగం అంజయ్య అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కాసాని జ్ఞానేశ్వర్ గతంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్‌గా శాసన మండలి సభ్యునిగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించారని అన్నారు. వారి నాయకత్వంలో నేడు తెలంగాణలో తెలుగుదేశంపార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆశాబావాన్ని వ్యక్తం చేశారు. బక్కని నర్సింహులును పోలిట్ బ్యూరోగా తీసుకుంటూ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సముచిత స్థానాన్ని కల్పించడం వల్ల జాతీయ అద్యక్షులు నార చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.



## షర్మిల బహిరంగ సభకు తరలిన నాయకులు

**చొప్పదండి ప్రభాతవార్త:**
వైఎస్ఆర్ సిపి అద్యక్షురాలు పాదయాత్రలో భాగంగా హాజీపూర్‌లో



నిర్వహించిన షర్మిల బహిరంగ సభకు చొప్పదండి నియోజక వర్గం నుండి పలువురు నాయకులు నియోజక వర్గ ఇంచార్జీ తడగొండ సత్యారాజ్ వర్మ ఆద్వర్యంలో తరలివెళ్లారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ షర్మీల పాదయాత్రకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతపురం తిరుపతి, నేరేళ్ల స్వామి, బోగోజు తిరుపతి, ఈ భూమేష్, కల్లెపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం విష్ణువర్ధన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం విష్ణువర్ధన్ రెడ్డి అందించిన సామాజిక సేవలు చిరస్మరణీయమని పలువురు లయన్స్ క్లబ్ అద్యక్షులు నలుమాచు సుధాకర్ కార్యదర్శి గొల్లపల్లి నరేష్ అన్నారు. ఈ మేరకు ఆయన జయంతిసందర్బంగా లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణి చేసి మాట్లాడారు. ఆయన విద్యరంగంలో సామాజిక రంగంలో అందించిన సేవలను మననం చేసుకుని పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో భూపాలపట్నం ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, లయన్స్ క్లబ్ కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్, సభ్యులు రాజేశ్‌పవార్, కొల్లూరి ఆంజనేయులు, ఆడేపు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## బాలల సంరక్షణ అందరి బాద్యత

**చొప్పదండి ప్రభాతవార్త:**
బాలలను సంరక్షించే బాద్యత అందరిపైన ఉందని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో ఆయన అద్యక్షతన నిర్వహించిన పంచాయితి కార్యదర్శిలకు ట్రైనింగ్ అండ్ సెన్సిటైజెషన్ కార్యాక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. చిన్న పిల్లలతో బిక్షాటన చేయించవద్దని బాల కార్మికులుగా తయారు చేయడం, బాల్య వివాహాలు చేయడం లాంటివి జరిగితే హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ భూమేష్, సూపరిండెంటింగ్ శ్రావణ్‌కుమార్, పిఎల్‌వి బాపురెడ్డి, పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు హిజ్రా ఆర్థిక సహాయం

### -- హిజ్రాను అభినందించిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ఇటీవల మేదరివాడలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించగా మేదరివాడకు చెందిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు హౌసింగ్ బోర్డ్



కాలనీకి చెందిన హిజ్రా గాజుల సరిత 2వేల రూపాయలు, 25 కిలోల బియ్యాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ 2వేల రూపాయలు బాధితులకు అందించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన హిజ్రా గాజుల హరితను కౌన్సిలర్ శ్రీపతి నరేష్ శాలువా కప్పి ఆమెను అభినందించారు. నేటి సమాజంలో సొంత వాళ్ళే పట్టించుకొని తరుణంలో జమ్మికుంట పట్టణంలో గత 14 సంవత్సరాలుగా హరిత పట్టణ షాపులను బిక్షటన చేస్తూ తన జీవనాన్ని కొనసాగిస్తుంది. అలాంటి హరిత అగ్ని ప్రమాద బాధితులకు సహాయం చేయడం గొప్ప విషయమని శ్రీపతి నరేష్ కొనియాడారు. దయచేసి పట్టణ ప్రజలు కూడా మీకు తోచిన సాయాన్ని బాధితులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత రాజేష్, మార్క స్వరాజ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించిన భక్తులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని గీతా మందిర్‌లో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. కార్తీక



మాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకుంటే మంచి జరుగుతుందని నమ్మకంతో చాలా మంది భక్తులు ఈ మాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకోవడం సర్వసాధారణం, శుక్రవారం పట్టణంలోని గీతా మందిర్‌లో దాదాపు 20 జంటలు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అత్యంత కన్నుల పండుగగా ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కె. ఐలయ్యకు సిఎం సహయనిధి ద్వారా మంజూరైనా రూ. 50వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును జమ్మికుంట పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప


మధ్యాహ్న బోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, కలెక్టర్, ఎమ్మెల్యేలు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభం

★ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయం ★ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

సిర్పూర్ నియోకజవర్గంలోని ఐదు మండలాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం కోనేరుచారిటబుల్‌ట్రస్టు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, కుమ్రం భీం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్ చాహాత్‌బాజ్‌పాయి, డీఈఓ అశోక్, ఎంవీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, కుమ్రం భీం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌లు పాల్గొన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థానంలో ఎదగాలని అన్నారు. కుటుంబం కోసం కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కళాశాలలో మధ్యాహ్నన భోజన కార్యక్రమం చేపట్టం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో వందశాతం పలితాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ విద్యతోనే ఏదైనా సాధ్యమని, నియోకవర్గంలోని వివిధ మండలాల నుండి కళాశాలలో చదివే విద్యార్థులు ప్రయాస పడకుండా సమయం వృదా కాకుండా ఉంటే ఇంటర్‌లో మంచి ఫలితాలను సాధించవచ్చనే ఉద్దేశ్యంతో ఏడు సంవత్సరాలుగా కళాశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. నాలుగు నెలల పాటు భోజనం అందించడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధికంగా విద్యార్థులు చదువుకుంటున్నారని దీంతో రెండు సార్లు రాష్ట్రంలోనే కుమ్రం భీం జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం సంతోషంగా ఉందన్నారు. కోనేరుట్రస్టు ఆధ్వర్యంలో టెట్ పాసైన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడంతో ఇటీవల జరిగిన డీఎస్సిలో పలువురు అర్హత సాధించడం సంతోషంగా ఉందన్నారు. కౌటాల మండలంలోని గుడ్లబోరి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కరీస్మా ఎంబీబీఎస్‌లో సీటు సాధించిందని కరీస్మాను పూర్తి ఫీజు చెల్లించి చదివించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రాన్ని ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి సత్రంలోని వంటశాల గది, అన్నదాన సత్రం యొక్క వసతులు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, డీఐఈఓ శ్రీదర్ సుమన్, ఎంఈఓ భిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

కెరమెరి, ప్రభాతవార్త



ఆన్‌లైన్‌లో చేసే మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ హబీబ్ ఉల్లా సూచించారు. శుక్రవారం మండలంలోని మెట్టపిప్రి గ్రామంలో ఆన్‌లైన్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులల్లో ప్రజల డబ్బుకు భద్రత ఉంటుందని, ప్రతీ ఒక్కరు తమ వద్ద నగదును పొదుపుతో పాటు లావాదేవీలు నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ఆమాయక ప్రజలను అనేక రకాల ఆశలు చూపించి వారి డబ్బులను లాక్కుంటున్నారని ఇలాంటి విషయాలపై ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే బ్యాంకు కార్యాలయంకు వచ్చి ఫిర్యాదు చేయాలని చెప్పారు. బ్యాంక్‌తో ప్రజలకు కలిగే లాభాలు, ప్రమాద భీమా పథకాల సౌకర్యాలపై ప్రజలకు వివరించారు. ఈ సదస్సులో ఫీల్డ్ అధికారి కార్తిక్, అకౌంటెంట్ భూమన్న, సీసీ కౌసల్య, ప్రజలు పాల్గొన్నారు.

## బాబూజగ్జీవన్‌రాం విగ్రహం కోసం భూమిపూజ

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త



బాబూజగ్జీవన్‌రాం విగ్రహ ప్రతిష్టాపన కోసం జిల్లా కేంద్రంలో భూమిపూజను నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని బాబూజగ్జీవన్‌రాం చౌక్‌లో ఆయన విగ్రహం ఏర్పాటు కోసం జడ్పిచైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కును భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం పాటు పడిన మహోన్నత వ్యక్తిగా జగ్జీవన్‌రాం కీర్తి పొందారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్ విండోచైర్మన్ అలిబిన్ అహ్మద్, ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు కేశవరావు, మాజీఎంపిపి బాలేష్‌గౌడ్, ప్రజా ప్రతినిధులు భీమేష్, శ్రీనివాస్, వెంకన్న, గోపాల్ నాయక్, ఎమ్మార్పిఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి దళితబంధు అందజేయాలి

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త




ఆసిఫాబాద్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ దళితుడికి దళిత బంధు పథకం వర్తింప చేయాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు ప్రజా ప్రతినిధులు మొర పెట్టుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామ సర్పంచ్ భీమేష్ ఆ గ్రామ దళిత ప్రజలతో కలిసి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామంలో దళితులు అధిక సంఖ్యలో ఉన్నారని ఈ నేపథ్యంలో అధికారులు అర్హులైన దళితులను గుర్తించి వారికి దళితబంధు పథకం వర్తింప చేయాలని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామస్థులు సుధాకర్, తదితరులు ఉన్నారు.

## స్టేట్‌మీట్‌కు మార్లవాయి ఆశ్రమ విద్యార్థి ఎంపిక

జైనూర్, ప్రభాతవార్త



మండలంలోని మార్లవాయి గ్రామ ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కె బాదు అను విద్యార్థి స్టేట్ మీట్‌కు ఎంపికయ్యాడు. ఇంటర్ సొసైటి ఆద్వర్యంలో ఏటూరునాగారంలో జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో బాధు మంచి ప్రతిభ కనబర్చగా రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు ఎంపికైనట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయుడు నిలకంట్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడంపై సర్పంచ్ కనక ప్రతిభ, వెంకటేశ్వర్‌లు అభినందించారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## గిరిజన నిరుద్యోగులకు రుణాలు కల్పించాలి

జైనూర్, ప్రభాతవార్త

గిరిజన నిరుద్యోగులకు ఐటిడిఏ ద్వారా మంజూరు అవుతున్న ట్రాకర్ రుణాలు లబ్దిదారులకు అందించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్‌కు కలిసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ గిరిజన అభ్యర్థులను స్వయం ఉపాధి కోసం ఐటిడిఏ ద్వారా ట్రాకర్ రుణాలు మంజూరు అవుతూన్నయని తెలిపారు. మంజూరు అవుతున్న రుణాలను అభ్యర్థులకు అందించి ఆర్థికంగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో ఆయన వెంట సర్పంచ్ సంఘం మండల అధ్యక్షుడు మడావి భీంరావు, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షుడు భగవంత్‌రావు, తదితరులు ఉన్నారు.

## అనుమతి లేని అక్రమ కలపను స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త

పెంచికల్‌పేట్ మండల కేంద్రంలో జడ్పిటిసి సుముద్రాల సరిత రాజన్న నూతనంగా నిర్మిస్తున్నట్లు ఇంట్లో ఫారెస్టు అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉన్న కలపను స్వాధీనం చేసుకున్నారు. గత రెండు రోజుల క్రితం కూడా అక్రమ కలప అతని వద్ద లభించగా నేడు కూడా అతని వద్దే కలప లభించడంతో అటవీ అధికారుల అలసత్వంపై అనుమానం వ్యక్తమవుతున్నాయి. పట్టుకున్న కలప విలువ సుమారు రూ. 50 వేల విలువ ఉంటుందని ఎఫ్ఆర్ఓ వేణుగోపాల్ వెల్లడించారు. ఈ మేరకు సముద్రాల రాజన్నపై కేసు నమోదు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రేంజ్ అదికారి రమాదేవి, ఎఫ్‌బిఓ సాగరి, ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు. సముద్రాల రాజన్నపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేని కలప ఎవరి వద్ద ఉన్న స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ దాడుల్లో డిప్యూటి రేంజ్ అధికారి రమాదేవి, ఎఫ్‌బీఓ సాగరిక, ఫారెస్టు సిబ్బంది, వాచర్లు పాల్గొన్నారు.



పట్టుబడ్డ కలప

# కంపెనీ అభివృద్ధికి తోడ్పడాలి

**- కలెక్టర్ రాహుల్‌రాజ్**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలో రాష్ట్రానికే తలమానికంగా పేరు పొందిన సిర్పూర్ పేపర్ మిల్లు నిర్వహణంలో నెలకొన్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుని కంపెని అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా రవాణా అధికారి లక్ష్మితో కలిసి సిర్పూర్ పేపర్ మిల్లు ప్రతినిధులు, లారీ అసోసియేషన్ సభ్యులు, లారీల యజమానులతో సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఎస్పియం పరిశ్రమ, జేకే యాజమాన్యంతో జరిగిన ఒప్పందం మేరకు గతంలో లారీ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, లారీల యజమానులు వారి వాహనాలకు సంబంధించిన





దృవపత్రాలను కల్గి ఉండాలని డ్రైవర్‌లు లైసెన్సు కల్గి ఉండడంతో పాటు వాహనం నడిపే సమయంలో మద్యం సేవించకుండా చూడాలని తెలిపారు. గత నాలుగేళ్లుగా కంపెని మూత పడిందని స్థానికులకు ఉపాధి కల్పించడం కోసం జేకే యాజమాన్యంతో ఒప్పందం జరిగిందని గుర్తుచేశారు. వాహన రవాణా కంపెని అభివృద్ధిలో ఎంతో కీలకమైనదన్నారు. గతంలో 12 కేంద్రాలు ఉండగా నూతనంగా నాలుగు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఒప్పందం ప్రకారం రవాణా బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్షలో ఎస్పియం ప్రతినిధులు సీజీఎం బియాని, జీఎం శ్రీమన్నారాయణ, లారీ అసోసియేషన్ సభ్యులు, లారీ యజమానులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలకు తాళంవేసి విద్యార్థుల నిరసన

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

ఉపాధ్యాయుల కొరతతో పాఠశాలకు తాళం వేసి, విద్యార్థులు నిరసన తెలిపిన సందర్భం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం న్యాలోలం గ్రామంలో జరిగింది. విద్యార్థులు, ఎస్ఎంసి చైర్మెన్ వెంకగారి భూమయ్య వివరాల ప్రకారం దిలావర్‌పూర్ మండలం న్యాలోలం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు మొత్తం 80 మంది విద్యార్థులు ఉండగా కేవలం ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, అందులో ఎవరో ఒకరు సెలవు తీసుకోవడంతో ప్రతీరోజు ఇద్దరు ఉపాధ్యాయులతోనే తరగతులను నెట్టుకొస్తున్నారని, ఇద్దరే ఉపాధ్యాయులు ఉండడంతో తరగతులు సక్రమంగా జరుగడం లేదని, ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు కనీసం ఐదుగురు సాధారణ, ఒకరు భాషా పండితులు ఉపాధ్యాయులుండాలని, కాని ఇక్కడ పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, దాదాపు 80 మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలకు తరలివెళ్లారని చెప్పారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధించకుండానే పరీక్షలు రాయమంటే ఎలా రాయాలని అందుకే ఉపాధ్యాయుల కొరత తీర్చాలని పాఠశాలకు తాళంవేసి నిరసన తెలుపడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి కస్తూరి శంకర్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ లక్ష్మణ్‌లు పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారకు. ఎస్ఎంసి చైర్మెన్ ససేమిరా ఒప్పుకోకపోవడంతో సోమవారంలోగా ఇద్దరు ఉపాధ్యాయులను పాఠశాలకు నియమించేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అదేవిధంగా మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఇప్పటికీ ఎటువంటి అభివృద్ధి ప్రారంభం కాలేదని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించేలా చూడాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు విన్నవించారు.



# పాఠశాలలో మూత్రశాలలు పూర్తి చేయాలి

**- బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి**

జైనథ్, ప్రభాతవార్త

వారం రోజుల్లో జైనథ్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూత్రశాలలు పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి అన్నారు. ఆగస్టు నెలలో జైనథ్ మండల సమస్యల సాధనలో భాగంగా పాఠశాలను సందరిన్శంచినప్పుడు మూత్రశాలలు లేక విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వెంటనే మూత్రశాలలు నిర్మించక పోతే విద్యార్థులతో కలిసి రిలే దీక్ష చేస్తామని ప్రకటించడంతో మూత్రశాలలను దసరాలోపు నిర్మాణం చేస్తామని టీఆర్ఎస్ నాయకులు విద్యార్థులకు హామీ ఇచ్చారని, పనులు ప్రారంభించిన ఇప్పటి వరకు పూర్తి కాలేదు. శుక్రవారం పాఠశాలను సందర్శించిన సుహాసిని మూత్రశాలలు వారం రోజుల్లో పనులు పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులతో కలిసి దీక్ష చేపడతామని అన్నారు. అటు మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు చెప్పగా, భోజనాన్ని పరిశీలించగా పురుగులు, వ్యర్థాలు కనిపించడంతో సిబ్బందిని ప్రశ్నించగా వారు సరుకులు సరిగా రావట్లేదని తెలియజేశారు. అలాగే ఇతర గ్రామాల నుంచి జైనథ్‌న పాఠశాలకి వచ్చే విద్యార్థులకు సరైన సమయానికి బస్సులు లేక ఇబ్బంది పడుతున్నామని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షులు రాందాస్, జైనథ్ ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి, గటిక క్రాంతికుమార్ తదితరులు ఉన్నారు.



# మంచిర్యాల వార్త



## పేదరికం చదువుకు, ఉద్యోగానికి అడ్డు రాకూడదు

నిర్మల్, ప్రభాతవార్త :

పేదరికం, చదువుకు, ఉద్యోగానికి అడ్డు రాకూడదని గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ సభ్యులు కడారి నరేష్ అన్నారు. నిర్మల్ జిల్లాకు చెందిన ఉన్నత విద్యలు చదివి డిఎస్సీకి ప్రిపేర్ అవుతున్న సమయంలో ప్రతీ ఒక్కరూ తరగతి గదిలో లేదా ఆన్‌లైన్‌లో శిక్షణ తీసుకుంటున్నారని, అందుకు అనుగుణంగా సహాయం చేయాలని గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్‌ను సంప్రదించగా, స్పందించిన కడారి నరేష్ దీపావళి కానుకగా సదరు మహిళలకు స్మార్ట్ ఫోన్‌ను బహుమతిగా అందజేశారు. కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించాలని ఆకాంక్షించారు. స్మార్ట్‌ఫోన్ అందించినందుకు మహిళ కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యోగం వచ్చాక మీలాగా పదిమందికి సహాయం చేస్తానని మాటిచ్చారు.

## కార్మికులందరూ విద్యుత్ సవరణ బిల్లును అడ్డుకోవాలి

నిర్మల్, ప్రభాతవార్త

కార్మికులందరూ ఐకమత్యంతో పోరాటపటిమ కనబరిస్తేనే కేంద్రం తెస్తున్న విద్యుత్ సవరణ బిల్లును అడ్డుకోగలమని ఒకవేళ బిల్లు ఆమోదించబడితే కారఇ్మకుల ఉద్యోగాలు కోల్పోవడంతోపాటు రైతులకు, బడుగు, బలహీనవర్గాకు రాష్ట్రాలు ఇస్తున్న సబ్సిడీలు రద్దయి విద్యుత్ బిల్లులు మోయలేనంతగా పెరుగతాయని విద్యుత్ ఉద్యోగుల సంఘం 1104 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేమునురి వెంకటేశ్వర్లు చెప్పారు. శుక్రవారం రోజు 1104 సంఘం నిర్మల్ డివిజన్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సవరణ బిల్లు ఆమోదం పొందితే ప్రైవేటు పారిశ్రామిక వేత్తలు 70 ఏళ్లుగా మనం నిర్మించిన పంపిణీ, ఉత్పత్తి వ్యవస్థలనేడు పయోగించుకుని సంక్షేమానికి తిలోదకాలు ఇచ్చి లాభాలే ధ్యేయంగా రైతులు సామాన్యుల నడ్డఈ విరుస్తారని పేర్కొన్నారు. రాబోయే కాలమంతా మనకు పోరాటాల కాలమని, ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి ఆందోళనల్లో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి అక్కల పోచయ్య, జిల్లా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ రాజేశ్వర్, వర్కింగ్ ప్రసిడెంట్ కుమారస్వామి, నిర్మల్ డివిజన్ అద్యక్షులు కొడాలి వెంకట రమణ, కార్యదర్శి మనోహర్ స్వామి, రాష్ట్ర సహాయ కార్యదరశ్వి కొరిపెల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేశ్వర్‌రావు, జిల్లా సలహాదారులు రేగుంట రాజేశ్వర్, శ్రీరామోజు పస్రాద్, భైంసా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గంగాకిషన్, దేవరావు, వర్కింగ్ ప్రసిడెంట్ రాజశేఖర్, జెన్‌కో రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్, విద్యాసాగర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని సిర్గాపూర్ గ్రామంలో కి.శే. అధికారఇ సామెల్ జ్ఞాపకార్థం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరాన్ని శుక్రవారం కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ ప్రారంభించారు. శాంత ఫౌండేషన్, ఇండియన్ రెడ్‌క్రాస్, హాండ్స్ ఆఫ్ హోప్ రెడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన వైద్యుల ఆధ్వర్యంలో ఏడువందల మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షలు, ఈసీజీ, ఎక్స్ రే, ఎకో కార్డియోగ్రాం పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగారెడ్డి, జెపి చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, ఎంపిపి పాల్దె అక్షర అనిల్, ఇట్టెడి గంగారెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ రమణ రెడ్డి, విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ముథోల్,ప్రభాతవార్త

రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముథోల్ మండలంలోని ఎడ్బిడ్, బోరేగామ్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు విశేషంగా కృషిచేస్తుందని వెల్లడించారు. రైతులను రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. దళారుల బెడద నివారించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. అనంతరం బోరేగామ్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటి హాల్ ప్రహారి గోడ నిర్మాణానికి స్థానిక సర్పంచ్‌తో కలిసి భూమిపూజ చేశారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ఈ కార్యక్రమంలో ఏపీసీఎస్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, తహసీల్దార్ శ్యామ్‌సుందర్, ఎంపిపి అయేషా అఫ్రోజ్‌ఖాన్, వైస్ ఎంపిపి లావణ్య రవీందర్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రామ్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మక్దుం ఖాలీద్, అధికారులు, ఎంపిటిసి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, రైతులు, తదితరులు


పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న ఈఓ పవన్‌కుమార్|3తీ

## పారిశుధ్య పనులు పరిశీలించిన ఈఓ

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్ మండల కేంద్రంలోని ఆయా కాలనీల్లో జరుగుతున్న పారిశుధ్య, పనులను శుక్రవారం గ్రామ పంచాయతీ ఈఓ పవన్‌కుమార్ పరిశీలించారు. గ్రామంలో పలు వీధులను తిరిగి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కంటి ఆసుపత్రి వద్ద బాసరకు వెళ్లే రహదారిపై ఇరువైపులా పిచ్చి మొక్కలను ట్రాక్టర్ బ్లేడుతో తొలగింపు పనులు పరిశీలించారు.

## బోథ్ ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే ఖబర్దార్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పై అసత్య ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అని బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం బోథ్ నియోజక వర్గ ఎమ్మెల్యేపై వాట్సాప్ గ్రూపులో వాట్సాప్ వేదికగా కొందరు బోథ్ నాయకులు మునుగోడు నియోజకవర్గంలోని అంతంపేట గ్రామంలో డబ్బులు ఇవ్వకుండా పరారయ్యారని, అందుకే ఓటర్లు ఓటు వేయలేదని అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తున్న వారిని ఈ ఆరోపణలను బోథ్ నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల కన్వీనర్లు బోథ్ టీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు.బోథ్ నియోజక వర్గంలో రాథోడ్ బాపురావుకి ప్రజల్లో ఆదరణ పెరుగుతున్న ప్రజాదరణ ప్రజల బలం చూసి ప్రతిపక్ష నాయకుల వెన్నులో వణుకు పుడుతుందని తెలిపారు. ఇంకోసారి ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే బాగోదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తొమ్మిది మండలాల కన్వీనర్లు కృష్ణారెడ్డి, తోట వెంకటేష్, అరుణ్, బ్రాహ్మానందం, శివారెడ్డి, బాలాజీ, పాటలు నాగయ్య రాజారాం, బోథ్ అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, భాస్కర్, అబ్దుల్లా, సంతోష్, గంగారెడ్డి, అడెల్లు, నారాయణ, పోశెట్టి ఉన్నారు.

## ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త



ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కి మాతృవియోగం కలిగింది. ఇటీవల వారి అమ్మ రాజమ్మ మరణ వార్త ఎమ్మెల్యే జోగు రామన్నకు చేరడంతో కామారెడ్డిలోని బస్వాపూర్ గ్రామానికి చేరుకొని గంప గోవర్ధన్‌రెడ్డిని కలిసి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. శ్రద్ధాంజలి ఘటించి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, పోతారెడ్డి ఉన్నారు.

## ముత్యాంపేట్‌లో పోలీసుల తనిఖీలు

సిరికొండ, ప్రభాతవార్త

గంజాయి రహిత జిల్లా కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్ల ఎస్పీ ఆదేశం మేరకు సిరికొండ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ఎస్సై నీరేష్ ఆధ్వర్యంలో మండలంలోని ముత్యాంపేట్ గ్రామంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా టేకం జంగు ఇంటి పెరట్లో ఏడు గంజాయి మొక్కలను పెంచుతుండగా వాటిని పికివేసి సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారుల సమక్షంలో వాటిని దహనం చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ఇంట్లోగానీ వ్యవసాయ చేనులో గాని గంజాయి సాగు చేస్తే ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందకుండా చేస్తామని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## టీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ మన గుడి కార్తీక మాస మహోత్సవములను పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా తలమడుగులోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో ఈనెల 5న మంగళ కౌశిక ద్వాదశి వ్రతము, 7వ తేదీన ఉదయం సత్యనారాయణ వ్రతము, సాయంకాలం దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు గొల్లపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ సభ్యులు కల్లెం తిరుపతిరెడ్డి, ఆలయ పూజారి నేరెళ్ల కళ్యాణ్‌కుమార్ తెలిపారు.

## అధికారులకు ఘన సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త



తలమడుగు మండలంలో ట్రైనింగ్ ఐఎఫ్‌సీ అధికారులు వారం రోజుల పాటు పలు గ్రామాల్లో పర్యటించారు. అక్కడ ఉన్న పరిస్థితులను, సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలకు ప్రభుత్వానికి సంబంధించిన భవనాలను, ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను గ్రామాల్లో ఎలా అమలు చేస్తున్నారో దగ్గరుండి చూశారు. అయితే శుక్రవారం మండలంలోని కజ్జర్ల గ్రామంలో స్థానిక సర్పంచ్ మొట్టే వెంకటమ్మ కిరణ్‌కుమార్‌లు రైతు వేదికలో అధికారులకు వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. మా గ్రామానికి అధికారులుగా మీరు వచ్చి మాకు సలహాలు, సూచనలు వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు మొట్టే కిరణ్‌కుమార్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మొట్టే వెంకటమ్మ, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, ఉప సర్పంచ్ ప్రశాంత్, ఎంపీడీఓ రామకాంత్, ఐఎఫ్‌సీ ట్రైనింగ్ అధికారులు మనోజ్‌కుమార్, రాజు, విక్రమ్, స్వప్నల్, ఉపాధ్యాయులు రమకాంత్, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, కారోబార్ రమాకాంత్, మున్నా, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.





పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

## ఛలో నాందేడ్ బౌద్ధధర్మ సమ్మేళనం

భైంసారూరల్,ప్రభాతవార్త

భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో నాందేడ్‌లో శుక్రవారం బౌద్ధధమ్మ సమ్మేళనం కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బౌద్ధ ఉపాసిక,ఉపాసకులు, పంచిత్ బహుజన ఆగాడి పదాధికారులు, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు గాడ్బలే ప్రభాకర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో భారతీయ పంచిత్ బహుజన అగాడి జాతీయ అధ్యక్షులు అంబేద్కర్, భారతీయ బౌద్ధమహాసభ రాష్ట్రీయ నాయకులు భీమ్‌రావు అంబేద్కర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. బౌద్ధము గురించి మార్గదర్శనం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ సంస్కార్ విభాగం ఉపాధ్యాక్షులు వాగ్మారే నారాయణ, వీబిఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జాడే గంగాధర్, దిలీప్ కదం, చంద్రే లక్ష్మణ్, సుభాష్ కాంబ్లీ, తదితరులు పాల్గొన్నారు .

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన వీసి

బాసర,ప్రభాతవార్త

నిర్మల్ జిల్లా బాసర విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్జియుకేటి యూనివర్సిటి వీసి వెంకటరమణ అన్నారు. యూనివర్సిటిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణిస్తూనే క్రీడల్లో రాణించాలని అన్నారు. కాకతీయ గ్రౌండ్‌లో క్రికెట్ నెట్ ప్రాక్టీస్‌ను డైరెక్టర్ సతీష్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో అత్యవసర సేవలు అందించేందుకు సెక్యూరిటి అవుట్ పోస్టింగ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. బాలికల వసతి గృహంలో ఉన్న శౌచాలయంలో నూతనంగా బిగించిన తలుపులను పరిశీలించారు. క్యాంపస్‌లో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, తగితన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశంలో హ్యాకథాన్కు ఎంపికైన విద్యార్థులతో పాటు అథ్లెటిక్ పోటీలను రాణించిన విద్యార్థులను అభినందించారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు పార్కుకు ప్రారంభించారు. ఈ కార్యక్మమంలో డైరెక్టర్ సతీష్‌కుమార్‌తో పాటు యూనివర్సిటి అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వీసి వెంకటరమణ

# నియామకాల్లో అవకతవకలపై విచారణ జరిపించండి

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఔట్ సోర్సింగ్ రిక్షా కార్మికుల నియామకంలో జరిగిన అవకతవకలపై తగిన విచారణ జరిపించాలని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ బి.సుమన్ రావుకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, మైస రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సంఘం నాయకులు మంథని లింగయ్య శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చేసిన కృషి, పోరాటం ఫలితంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ద్వారా రామగుండం కార్పొరేషన్ మేయర్ సహకారంతో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచనల మేరకు 87 మంది కార్మికులకు ఔట్ సోర్సింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, ఇందులో కొంత మంది రిక్షా కార్మికులు కానీ వారు కూడా అక్రమ మార్గాల ద్వారా ఉద్యోగాలు పొందారని ఆరోపించారు. దీనిపై తగిన విచారణ జరిపించి, అక్రమ మార్గాల ద్వారా ఉద్యోగాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని, నిజమైన రిక్షా కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు.



## సింగరేణి రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: సింగరేణి రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు క్షేత్ర స్థాయిలో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కార్య నిర్వాహణ కమిటీ కన్వీనర్ చొప్పదండి దుర్గాప్రసాద్ విజ్ఞప్తి చేశారు.



సింగరేణిలో మూల స్థంబాలుగా నిలుస్తూ ఉత్పత్తి, ఉత్పాదకతలో ముందు భాగంలో నడుస్తూ నాటి నుంచి నేటి వరకు పెద్ద సమూహ ఉద్యోగులుగా సింగరేణిలో పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీలకు గుర్తింపు సంఘంలో సరైన ప్రాతినిధ్యం లేక కేవలం ఓటు బ్యాంక్‌కు పరిగణించడమే తప్ప సరైన గుర్తింపు రావడం లేదని అన్నారు. సమాంతర న్యాయం లేక ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను త మ అవసరాలకు, ప్రాబల్యాలకు ఓటు బ్యాంక్‌గా వినియోగించుకుంటున్నారని అన్నారు. సింగరేణిలో మొదట బొగ్గును వెలికి తీయడంలో అత్యంత ధైర్య సాహసాలు ఎస్సీ ఉద్యోగులు మాత్రమే పని చేశారని,నాటి నుంచి నేటి వరకు వారికి సాంఘిక న్యాయంలో సమన్యాయం దొరకలేదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో 11 ఏరియాలలో కనీసం 4 ఏరియాలలో అయినా నాలుగు స్థానాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న గుర్తింపను సంఘం ఎన్నికల్లో గెలిచిన సంఘం లెవెన్ మెన్ కమిటీలో, జిఎం కమిటీలో, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ఆ సంఘాల నాయకులకు ఖచ్చితంగా ప్రాతినిధ్యం కల్పించి సముచితమైన స్థానాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## సింగరేణి స్టేడియంలో శిక్షణ తరగతులు

గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ నియామకం కోసం వ్రాత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులు సింగరేణి సేవా సమితికి దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యుల పిల్లలకు, పరిసర ప్రభావిత గ్రామ ప్రజల పిల్లలకు, నిరుద్యోగుల యువతీ, యువకులకు శారీరక దారుఢ్యంలో సేవా సమితి ఆర్జీ 1 ద్వారా ఉచిత శిక్షణ తరగతులను జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఆర్జీ 1 అధికార ప్రతినిధిసిహెచ్.లక్ష్మినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్న ఈ శిక్షణకు అభ్యర్థులు ఉదయం 9గంటలకు షార్ట్స్, టీ షర్ట్స్, షూష్ వేసుకొని హాజరు కావాలని ఆయన సూచించారు.



## ముత్యంపేటలో యువతి అదృశ్యంపై కేసు నమోదు

మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన ఓ యువతి (18) అదృశ్యంపై ఆమె తండ్రి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి తెలిపారు. ఈనెల 3న ఉదయం జగిత్యాలలోని కాలేజీకి వెళ్తున్నట్లు చెప్పి తిరిగి ఇంటికి రాలేదని, తన కూతురు కొరకు సెల్‌ఫోన్ నెంబర్‌కు ఎన్నిసార్లు ప్రయత్నించినా పనిచేయలేదని, తమ బంధువుల వద్ద విచారించిన ఆచూకీ తెలియలేదని, యువతి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కార్మిక సమస్యల పరిష్కారమే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ధ్యేయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణి గని కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తుందని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. ఓసిపి 3 కృషి భవన్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. గుర్తింపు కార్మిక సంఘంగా టిబిజికెఎస్ 70కి పైగా హక్కులను తీసుకు రావడం జరిగిందని, 18వేల పైచిలుకు యువత సింగరేణిలో ఉద్యోగాలు పొందారంటే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చొరవ వల్లనేనని అన్నారు. భవిష్యత్‌లో కూడా టిబిజికెఎస్‌తో మరిన్ని హక్కులు సాధించబడుతాయని అన్నారు. కార్యక్రమంలో నాయకుల శంకర్ నాయక్, సత్యనారాయణ రెడ్డి, చంద్రయ్య, సమ్మయ్య, రవీందర్, సంజీవ్, మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, రంగిశెట్టి వెంకన్న, కార్మికులున్నారు.

## ఆరోగ్య తెలంగాణ సిఎం కెసిఆర్ లక్ష్యం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని 42వ డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ అన్నారు. సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య తెలంగాణలో భాగంగా దీర్ఘకాలి వ్యాధిగ్రస్తులైన బిపి, షుగర్ పేషంట్లకు ప్రతి నెల ఉచితంగా మందులు పంపిణీ చేసి ఎన్‌సిడి కిట్లను పేషంట్లకు ఇవ్వడం జరుగుతుందని, ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక అడ్డగుంటపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మణికేశ్వర రావు రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ ఎన్‌సిడి కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సీవో అనిత, ఎన్‌సిడి స్టాఫ్ నర్స్ అంబికా, గంగా, ఎఎన్ఎం స్వప్న, పద్మ, శ్రీనివాస్, శారద, ఆశా వర్కర్స్ సరస్వతి, పుష్ప, మల్లేశ్వరీ, మమత తదితరులున్నారు.

## మండల పరిషత్ ముందు అవినీతి నిర్మూలనపై ప్రతిజ్ఞ

మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం అబ్జర్వేన్స్ ఆఫ్ విలేజ్ అవేర్నెస్ వీక్ కార్యాలయం సందర్భంగా అవినీతి నిర్మూలనపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల పరిషత్ ఎంపిడివో, ఎంపివో, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్‌తో పాటు మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఫోటో పెయింటింగ్‌ను బహుకరించిన ప్రముఖ ఆర్టిస్ట్ ప్రభాకర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు) తను గీసిన టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ కొన్ని సంవత్సరాలుగా సుపరిచితులు కావడం వలన అభిమానంతో ఆయన ఫోటో ఆర్ట్ పెయింటింగ్‌ను గీసి శుక్రవారం జమ్మికుంటలోని తన కార్యాలయంలో శాలువాతో సత్కరించి బహుకరించారు. తన ఆర్ట్ పెయింటింగ్‌ను చూసి గెల్లు శ్రీనివాస్ యాదవ్ మురిసిపోయి ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు)ను అభినందించారు.

## పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:




పట్టుదల, కృషి ఉంటే సాధించలేనిది ఏది లేదని జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని కళాశాలలో కొత్తగా ఇంజనీరింగ్‌లో జాయిన్ అయిన విద్యార్థులు, తల్లిదండ్రులకు శుక్రవారం ఒరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. తమ కళాశాలలో నూతనంగా చేరి మొదటి సంవత్సరం చదవబోయే విద్యార్థుల బాధ్యత తనదే అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఇందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... పిల్లలను తల్లిదండ్రులు పర్యవేక్షించాలన్నారు. గొప్ప ప్లేస్‌మెంట్స్ సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని తదనుగుణంగా కష్టపడాలని సూచించారు. లైబ్రరీ, స్పోర్ట్స్, ఎన్ఎస్ఎస్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అతి త్వరలో కళాశాలకు అటానమస్ కూడా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు. కొనసాగుతున్న గెస్ట్ లెక్చర్...

ఛాలెంజెస్ ఇన్ అనలాగ్ ఐసి డిజైన్ ఇన్ లోయర్ టెక్నాలజీ నాలెడ్జ్ అంశంపై సీనియర్ డిజైన్ డాక్టర్ సుభాకర్ రెడ్డి శుక్రవారం 3,4వ సంవత్సరం విద్యార్థులకు గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. ఐసి డిజైన్‌పై లోతుగా వివరించారు. ఈ రంగంలో ఉన్న అవకాశాలను తెలిపారు. విద్యార్థులు నేర్చుకోవాల్సిన విషయాలు వివరించారు.

## కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వారోత్సవాలను కెటిఆర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 9న కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదినం ఉండగా, శుక్రవారం కరీంనగర్‌లోని వీరబ్రహ్మేంద్ర వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా దేవేందర్ రెడ్డి హాజరై వృద్ధులకు అన్నదానం చేశారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు తమ్మనవేని అంజి యాదవ్ ఆధ్వర్యంలో వారోత్సవాలు జరుగుతుండగా వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాజయ్య, వడ్లకొండ అనిల్, అల్లు యువత, సభ్యులు గువ్వ సంతోష్, శంకర్, అనిల్, శ్రీనివాస్, హరీష్, సాగర్, రాకేష్, గణేష్, లడ్డు, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- నీలి విప్లవంతో చేపల దిగుమతి నుండి ఎగుమతి స్థాయికి
- 3 లక్షల రొయ్య పిల్లలు ఎల్ఎండి రిజర్వాయర్‌లో విడుల
- మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం ఎల్ఎండి జలాశయంలోని గంగమ్మ దేవాలయం వద్ద మత్స్యశాఖ అధ్వర్యంలో ఉచితంగా 3 లక్షల రొయ్య పిల్లలను జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... తెలంగాణ అవిర్భావం అనంతరం జలాలను ఒడిసి పట్టి నిలువ చేసుకునేలా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. దీంతో నీలి విప్లవాన్ని సాధించి చేపల దిగుమతి చేసుకునే దశ నుండి ఎగుమతి చేసే స్థాయికి రాష్ట్ర ప్రభుత్వం ఎదిగిందన్నారు. ఎండాకాలంలో సైతం చెరువులు మత్తడులు దూకుతున్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం 30 లక్షల చేప పిల్లలను విడుల చేస్తూ ప్రత్యక్షంగా 1500, పరోక్షంగా మరో 900 మంది మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు చూపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సంపద పెరగాల, మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని 897 చెరువులలో సుమారుగా 2.29 కోట్ల చేప పిల్లలను విడుదల చేశామన్నారు. ప్రతి ఒక్క చేప పిల్లలకు 1.63 పైసల చొప్పున దాదాపు 162.37 లక్షలు ఖర్చు చేసి చెరువులలో విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 2019 సంవత్సరం నుండి ఎల్ఎండిలో 77 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేశామని, దీంతో 19 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. భూమిని, నీళ్ళను నమ్ముకున్న వారికి అండగా నిలబడి భరోసా కల్పిస్తున్నామన్నారు. చేప పిల్లల పంపిణీలో మత్స్యకారులకు ఎలాంటి ఖర్చు లేకుండా రవాణా చార్జీలు, చేప పిల్లల ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తూ పూర్తిగా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కాళేశ్వరం జలాలతో చెరువులు అన్ని నిండు కుండలా మారాయని, మత్స్య సంపద పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, నగర మేయర్ సునిల్‌రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి దేవేందర్, సిబ్బంది మత్స్య సహాకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలను సమన్వయంతో ఎదుర్కొవాలి

- ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పనిచేయాలి
- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ - పర్లపల్లిలో మాక్ డ్రిల్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వెలువడే విషవాయువులతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా లైన్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో హరిత బయోటెక్ ఫ్యాక్టరీలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం శుక్రవారం మాక్ డ్రిల్ నిర్వహించింది. దీనిని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పరిశీలించారు. అనంతరం గరిమ అగర్వాల్ మాట్లాడుతూ... అనుకొని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రాణాలు ఎలా రక్షించుకోవాలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారని అన్నారు. ఇలాంటి మాక్ డ్రిల్ అవగాహన వల్ల ప్రజల్లో ప్రకృతి వైపరీత్యాలు సందర్భంగా తమని తాము ఎలా కాపాడుకోవాలో తెలుసుకునే వీలుంటుందని తెలిపారు. లైన్ డిపార్ట్‌మెంట్స్ ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జువేరియా, జిల్లా అగ్నిమాపక అధికారి టి. వెంకన్న, ఎన్‌డిఆర్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దామోదర్ సింగ్, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ డి. ప్రభాకర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి. పరమేశ్వర్, ఎంపిడివో రవీందర్ రావు, ఎంపిఓ కిరణ్ కుమార్, తహాశీల్దార్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన బడి పనులు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి...



మండలంలోని మొగిళిపాలెం గ్రామంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన పనులను డీఈవో జనార్ధన్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. మేజర్, మైనర్ వర్క్స్, పెయింటింగ్, ఎలక్ట్రికల్ పనుల గురించి ఆరా తీశారు. చివరి దశకు వచ్చిన పనులు త్వరగా పూర్తి చేయించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం తరగతి గదులకు వెళ్ళి విద్యార్థులతో మాట్లాడి ప్రగతిని పరిశీలించారు. ఎస్ఏ - 1 పరీక్షల నిర్వహణ తీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరియల్ ఆఫీసర్ ఆంజనేయులు, ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటి ఈఈ శ్రీనివాస రావు, ఏఈ రవి ప్రసాద్, సురేందర్ రెడ్డి, సర్పంచ్ సుస్మితా రమణా రెడ్డి, ఎంపిటిసి తిలక్ ప్రియారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ రమణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను తొలగించాలి

- మున్సిపల్ కమిషనర్ గంగాధర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పట్టణంలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వాటిని వెంటనే తొలగించాలని జగిత్యాల మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్ అధికారులను ఆదేశించారు.పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం టౌన్ ప్లానింగ్ సిబ్బంది,రెవెన్యూ సైట్ వెరిఫికేషన్ ఆఫీసర్‌లతో సమావేశం ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్.ఇట్టి సమావేశంలో టిఎస్‌బిపాస్ ఆన్లైన్ యందు భవన నిర్మాణ అనుమతుల నిమిత్తం ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తులను టిఎస్‌బిపాస్ ఆక్టు,మాస్టర్ ప్లాన్ల ప్రకారం బాధ్యతాయుతంగా నిర్ణీత సమయంలో పూర్తి చేయుటకు సంబంధిత సైట్ వెరిఫికేషన్ ఆఫీసర్,టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు.పట్టణంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఎంక్రోచ్ మెంట్లను తొలగించుటకు,అనుమతులు లేకుండా నిర్మించుచున్న కట్టడములను గుర్తించి అట్టి వాటిపై చర్యలు తీసుకొనుటకు టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో టిపిఓ ప్రవీణ్,టిపిఎస్ శ్యాంసుందర్,సైట్ వెరిఫికేషన్ ఆఫీసర్ పి.హారీష్‌కుమార్, రాజేంధర్‌రావు, చైన్‌మెన్లు అశోక్, అరుణ్‌లు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిండిపోయిన ధాన్యం రాశులు

- యంత్రం ద్వారా శుద్ధి చేస్తున్న రైతులు - ఆరబెట్టుతున్న రైతులు
- ధాన్యం తూకం ఎప్పుడు... చేస్తారో..? - ఎక్కడి ధాన్యం రాశులు అక్కడే..!
- కొనుగోలు కేంద్రాలలో నిండుకుంటున్న వరి ధాన్యం నిల్వలు
- వారం గడిచిన తూకం వేయని వైనం - మిల్లర్ల అలాట్‌మెంట్‌లో జాప్యమే కారణం..!



**మల్యాల, ప్రభాత వార్త:** వానాకాలం పండించిన వరి పంట కోతలు మొదలై 20 రోజులు అవుతున్నప్పటికి ఇంత వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కిలో ధాన్యం కొనుగోలు ప్రారంభం కాలేదు. పేరుకు మాత్రం వారం రోజుల క్రితం ఐకెపి సింగిల్ విండో ఆధ్వర్యంలో గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికి రైతులు కోతలు పూర్తయిన ధాన్యాన్ని కేంద్రాలకు పెద్ద ఎత్తున తరలిస్తున్నారు. అయితే కేంద్రాలలో ప్రారంభోత్స వాలకే పరిమితం కాగా అక్కడ ఎటువంటి కొనుగోలు ఏర్పాట్లు లేకపోవడం వల్ల రైతులు ప్రతిరోజు తమ ధాన్యం నిల్వల వద్ద కావలితో పాటు తూకం ఎప్పుడు వేస్తారోనని ఎదురు చూస్తున్నారు. మల్యాల మండలంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పలుచోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికి మద్దుట్ల గ్రామంతో మాత్రం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదు. అయినప్పటికి రైతులు ఎప్పటివలే చూస్తున్నారు. దీంతో కేంద్రం వద్ద ధాన్యం కుప్పలు పెరిగిపోయి ఇతరుల ధాన్యం అరబెట్టేందుకు స్థలం లేకుండా పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కేంద్రం వద్ద ధాన్యం రాశుల నిల్వలు పెరిగిపోవడం వల్ల అసలు సెంటర్‌ను ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియని పరిస్థితి నెలకొనడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం రాశులు నిల్వ చేసుకున్న వారికి అధికారులు కూడా అటు ముఖం చూడకపోవడం తూకం వేసే సమయం నాటికి ఎవరి క్రమం ఎవరికి తెలియకుండా గందరగోళం ఏర్పడే పరిస్థితి ఉందని వారు వాపోతున్నారు. మండలంలో అన్ని చోట్ల ప్రారంభించి తమ గ్రామంలో ఎందుకు ప్రారంభించడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా వరి తేమ శాతం సరిపోయినప్పటికి కేంద్రాలలో గింజ కొనుగోలు ప్రారంభించకపోవడం వల్ల ప్రతి రోజు వాటికి కాపలా ఉండాల్సి వస్తుందని రైతులు అంటున్నారు. తూకం వెంటనే ప్రారంభిస్తే ఈబ్బడి ముబ్బడిగా వస్తున్న ధాన్యం నిల్వ చేయడానికి స్థలం అందుబాటులోకి వస్తుందని, తూకం వేయకుండా జాప్యం చేయడం వల్ల రైతాంగానికి అనేక అవస్థలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు.

**పత్తాలేని రైస్ మిల్లుల అలాట్మెంట్...:** కాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం సేకరణకు పౌరసరఫరాల, మార్కెటింగ్ సహకార అధికారులు మిల్లర్లతో చర్చించి కేంద్రాలకు రైస్ మిల్లుల అలాట్మెంట్ చేయాల్సి ఉంటుంది. అయితే పలుచోట్ల కేంద్రాల ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభోత్స వాలు చేసి వారం గడిచిన ఇంత వరకు మిల్లుల కేటాయింపు జరపకపోవడం వల్లనే తూకం ఆగిపోయిందని తెలిసింది. అధికారులు మిల్లుల కేటాయింపులో నిర్లక్ష్యం వల్ల రైతులు అవస్థల పాలవుతున్నారు. కాగా ధాన్యం సేకరణకు గోనె సంచులు కూడా చేరినప్పటికి, కేంద్రాల పరిధిలో రైతులు ధాన్యం నిల్వలను కేంద్రాలకు తరలించడంతో అనేక చోట్ల స్థలాభావం పరిస్థితుల మూలంగా అవస్థలు ఎదుర్కొంటున్నారు.





# మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ




**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్‌లో యాజమాన్యం పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించి ఉత్పత్తులు తీసిందని నిర్వాసిత గ్రామాల ప్రజలు, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కాలుష్య నియంత్రణ అధికారి బిక్షపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాసిత గ్రామాల ప్రజలు పాల్గొని ప్రజాభిప్రాయ సేకరణలో ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యం అనుమతులను ఉల్లంఘించి బొగ్గు ఉత్పత్తులు అధికంగా తీసిందని, దీనిపై సింగరేణి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా నిర్వాసిత గ్రామాలకు ఎలాంటి ఆర్అండ్ఆర్ ఇవ్వలేదని అన్నారు. తమ భూములు దానం చేస్తే సింగరేణి యాజమాన్యం నిధులను ఇతర ప్రాంతాలకు దారాదత్తం చేయడం ఏమిటనీ అన్నారు. తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతేగాకుండా తమ వ్యవసాయ భూములు వ్యవసాయ యోగ్యంగా సింగరేణి యాజమాన్యం తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. ఆందోళనలు, నిరసనల నడుమ ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, యూనియన్ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నిర్వాసిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యలకు నిలయంగా సంక్షేమ హాస్టళ్ళు

**- హాస్టల్ విద్యార్ధులకు మెస్ చార్జీలు పెంచాలి**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సాగర్**

*శంకరపట్నం, ప్రభాత వార్త:*



జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి విద్యార్ధులకు మెస్ చార్జీలు పెంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి కస్కం సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్ధులను హాస్టల్‌లో వసతులపై, విద్యా బోధనలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాగర్ మాట్లాడుతూ... బాలుర సంక్షేమ వసతి గృహం ఎదుట ఉన్న మురికి కాలువతో చుట్టుపక్కల చెట్లు ఏపుగా పెరగడంతో దోమలు ఎక్కువగా తయారై విద్యార్ధులకు దోమల బెడద ఎక్కువగా ఉందని, తన క్షేత్రస్థాయి పర్యటనలో వెల్లడైందని తెలిపారు. అధికారులు, పాలకుల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిత్య, విజయ్, భారత్, మహేష్, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను పరిశీలించిన కమిషనర్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



పట్టణంలోని 11,13వ వార్డుల్లోని స్లాటర్ హౌస్‌లను శుక్రవారం సందర్శించి స్లాటర్ హౌస్‌లను ప్రతిరోజు శుభ్రంగా ఉంచుతూ చనిపోయిన గొర్రెలను,మేకలను కోయకుండా పర్యవేక్షణ చేయుటకు,గాంధీనగర్ స్మశాన వాటికను పరిశీలించి అక్కడ ఉన్న చెట్ల పొదలును తొలగించుటకు సంబంధిత ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్,జవాన్లకు ఆదేశించిన మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్.వీరి వెంట కౌన్సిలర్ నక్క జీవన్,నాయకులు బాలే శంకర్,టిపిఓ ప్రవీణ్,సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్.బాల యెల్లం,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ బాలే అశోక్, రాము, జవాన్లు, విష్ణువర్ధన్,బాలే నారాయణ, నక్క బాబు, లక్ష్మినారాయణ ఉన్నారు.

## జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం గురువారం నిర్వహించిన సమావేశంలో జిల్లా బీసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాజుల నాగరాజు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు బీసిలకు రాజకీయ పాలసీని ప్రకటించాలి.దేశ జనాభాలో సగం కంటే ఎక్కువగా ఉన్న బీసిలు ఓట్లు వేయకుండా తమ సీట్లు ఖాళీ చేస్తే అన్ని రాజకీయ పార్టీలు తమ కార్యాలయాలకు టూలెట్ బోర్డులు పెట్టుకోవాలని ఆయన హెచ్చరించారు.దేశంలోని అన్ని వర్గాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు,బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 25 శాతం రిజర్వేషన్ మాత్రమే అమలు కావడం సిగ్గుచేటని,అదికూడా సరిగా అమలు కావడం లేదని అన్నారు.దేశంలో 70 కోట్ల మంది జనాభా నా బీసిలకు ప్రత్యేక మాతృత్య శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఏ వర్గానికి లేని క్రిమీలేయర్ బిసి వర్గానికి వర్తింపజేసి బీసి రిజర్వేషన్ పూర్తిగా అమలు కాకుండా ప్రభుత్వం కుట్ర పన్నుతోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో గాజుల నాగరాజు,ఒరుగంటి భార్గవ్‌రామ్,బాలె వరుణ్,గాలిపెల్లి గంగాప్రసాద్,రంగు శ్రీకాంత్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం

**అందజేసిన రాకేష్ రెడ్డి సైన్యం**

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేకల రాజయ్య ఇటీవల మృతి చెందగా తన యువ సైన్యం ద్వారా సమాచారం అందుకున్న అతిధి బిల్డర్ కొమ్మిడి రాకేష్ రెడ్డి 50 కేజీల బియ్యం పంపించగా యువ సైన్యం వ్యవస్థాపకుడు పోతరవేన సతీష్ కుమార్‌తో పాటు మాజీ ఎంపిటిసి రవి, సమ్మయ్య, శ్రీధర్, రాజు, సురేష్, శ్రావణ్, కొమురయ్య, బిక్షపతి, రవి, రాజయ్యలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కేజీల బియ్యం అందజేశారు.

# రైతు పక్షపాతి సిఎం కేసీఆర్

**- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దాసరి**

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండల కేంద్రంలో ఐకెపి, పిఏసిఎస్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి మాట్లాడుతూ... ఐకెపి, పిఏసిఎస్ ద్వారా అలాగే డిసిఎంఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించుకుంటున్నామన్నారు. రైతుల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుల పక్షపాతిగా సిఎం కేసీఆర్ నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ధాన్యం బాండాగారంగా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం బాగుపడుతుందని కేంద్ర ప్రభుత్వ కొనుగోలు చేయకున్నా గాని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం ఇచ్చే మద్ధతు ధర ఏ గ్రేడ్ రకానికి 2060, కామన్ గ్రేడ్ రకానికి 2040 రూపాయల మద్ధతు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకా దేవి, ఆడిషనల్ డిఆర్‌డిఓ, తహశీల్ధార్ కె. రమేష్, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు కావేటి రాజు, నాయకులు ఆకుల మహేందర్, కన్వీనర్ కనికి రెడ్డి సతీష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, మండల యూత్ అద్యక్షులు శ్రీకాంత్, ఎంపిటిసి లక్ష్మి చిన్న స్వామి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కమల - నర్సయ్య, ఏఈ నాగార్జున, ఏపిఎం లత మంగేశ్వరి, ఉప సర్పంచ్ కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజ్ రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్లు పర్శనాయక్, విజయ సంతోష్ రెడ్డి, ఏఎమ్‌సి డైరెక్టర్ నరేష్, రైతు బంధు గ్రామ కో ఆర్డినేటర్ మహేందర్, నాయకులు బుద్దె కుమార్, చింతం మొగిళి, వెంకట స్వామి, శివయ్య, పడాల మల్లయ్య, రాచర్ల కుమార్, రేగుల సదానందం, కొండ్ర లక్ష్మణ్, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమాన్ని మరిచిన తెరాసా ప్రభుత్వం

**- 26న బహిరంగ సభను విజయవంతం చేయండి**

**- విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు మేఘస్వామి**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



దివ్యాంగుల పట తెలంగాణ ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని, న్యాయంగా దక్కాల్సిన హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తోందని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కన్నం మేఘస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన వికలాంగుల హక్కుల పోరాట దినోత్సవానికి జిల్లాలోని దివ్యాంగులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి నారాయణ రెడ్డి, పూసాల శంకర్, అమీనా బేగం, మడక సంపత్, మల్లేశ్వరీ, జంజర్ల జ్యోతి, అంతడుపుల సమ్మయ్య, కుడుదుల చంద్రకళ, కల్లుకోట రాజేందర్, కండెం శ్రీనివాస్ తదితరులున్నారు.

## పిట్టల రాజేందర్‌కు టియూడబ్ల్యూజె ఐజెయు ఘన నివాళి

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



సీనియర్ పాత్రికేయులు గోదావరిఖని ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపకులు పిట్టల రాజేందర్ మృతి పట్ల టియూడబ్ల్యూజె ఐజెయు పెద్దపల్లి మండల శాఖ పక్షాన పలువురు పాత్రికేయులు సంతాపం వ్యక్తం చేశారు. జర్నలిస్టు రాజేందర్ మృతికి సంతాపంగా శుఏక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం నుంచి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి కొవ్వత్తులు వెలుగుల మధ్య ఆయనకు పలువురు జర్నలిస్టులు ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ మాట్లాడారు. జర్నలిజానికి తీరని లోటు, ప్రముఖ దినపత్రికతో తన వృత్తిని ప్రారంభించి పలు దినపత్రికల్లో జర్నలిస్టుగా పిట్టల రాజేందర్ పని చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నారాయణదాస్ అశోక్, దాడుల నివారణ కమిటీ కో కన్వీనర్ చింతకింద చంద్రమొగిలి, జిల్లా కోశాధికారి బాలసాని రాజయ్య, పెద్దపల్లి మండల అధ్యక్షులు వీరమల్ల విద్యా సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, కోశాధికారి కొమిశెట్టి శ్రీనివాస్, జి.శ్రీనివాస్, కేతి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, బొల్లబతాతుల రాజేందర్, ఆరెల్లి మల్లేశం తదితరులున్నారు.

## స్వీపర్ కళావతిని సన్మానించిన మిత్ర ఫౌండేషన్

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*



కమాన్‌పూర్ సెకండరీ పాఠశాలలో స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్న కళావతి పదవీ విరమణ పొందగా, 1990-91 ఎస్ఎస్ఎస్ బ్యాచ్ మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళావతిని శుక్రవారం సన్మానించారు. ఈకార్యక్రమంలో పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, దాసరి శంకర్, వడ్లకొండ తిరుపతి, బొజ్జ శ్రీనివాస్, భూపల్లి మొండయ్య, మల్లెపల్లి స్వామి, వేముల శ్యాం, ఉప్పు శ్రీనివాస్, రావి కంటి శ్రీనివాస్, సామ శ్రీనివాస్, కొమురయ్య, ఆవునూరి దుర్గయ్యతోపాటు తదితరులున్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*

గుండారం రైతు వేదిక క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులకు వ్యవసాయ, ఉద్యానవ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంటలపై, కూరగాయల పంటలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, సర్పంచ్‌లు ఆకుల ఓదెలు, తాటికొండ శంకర్, ఉపసర్పంచ్ రాసకొండ చంద్రమౌళి, ఉద్యానవన అధికారి శ్రీకాంత్, వ్యవసాయాధికారి ప్రమోద్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, రైతులున్నారు.